విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 | సంచిక : 226 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శనివారం 06 ఏప్రిల్ 2024 | పేజీలు : 12 | వెల: 2/-

సరికొత్త అధ్యాయంగా
సీఎం జగన్ 'మేమంతా సిద్ధం'

అమరావతి, జనసాక్షి

ప్రజల కోసం నిలబడ్డ నాయకుడు.. ప్రజాసైన్యంతో ఎన్నికల రణ రంగంలోకి దూకితే ఎలా ఉంటుందో చూడాలంటే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన 'మేమంతా సిద్ధం' సభలను చూడాల్సిందే అంటున్నారు రాజకీయ విశ్లేషకులు.జన సామాన్యంతో చేయి చేయి కలిపి సాగుతున్న ఈ యాత్ర ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో సరికొత్త అధ్యాయంగా నిలిచిపోతుందని అంచనా.ఐదేళ్లూ తమను కాపుకాసిన నాయకుడి కోసం ప్రజలు దూరాభారాలు లెక్క చేయడం లేదు.. మలమల మాడ్చే ఎండలనూ పట్టించుకోవడం లేదు. ఒక్కసారి అంటే ఒక్కసారి అభిమాన నేతను కళ్ల నిండా చూసుకోవాలన్న ప్రజల తాపత్రయం అడుగడుగునా ప్రస్ఫుటంగా కనిపిస్తూంటుంది ఈ యాత్ర పొడవునా!.వైఎస్ఆర్ కడప జిల్లాలోని ఇడుపలపాయలో గత నెల 26న మొదలైన యాత్ర ఇప్పటికే కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాలను దాటుకుని నెల్లూరు జిల్లాలోకి ప్రవేశించింది. రాయలసీమ మొత్తం భానుడి భగభగలను సైతం తట్టుకుని అభిమాన జన సముద్రం సీఎం జగన్ వెంట ఒక ప్రవాహంలా కదిలింది. బస్సు యాత్ర రోజూ ఉదయమే ప్రారంభం కావాల్సి ఉండగా.. తెల్లవారుతూండగానే పరిసరాల్లోని అభిమాన గణం ముఖ్యమంత్రి జగన్ బస చేసిన టెంట్ దగ్గరకు చేరిపోతున్నారు.ఒక్కసారి కళ్లారా చూసేందుకు పోటీపడుతున్నారు. వారి అభిమానానికి ఆకలిదప్పులూ భయంతో దూరమైపోయాయి. గొంతు తడారిపోతున్నా.. శరీరం చెమటతో తడిసి ముద్దవుతున్నా.. సీఎం వైఎస్ జగన్‌పై వారి అభిమానం అణువంత కూడా తగ్గలేదు. చిక్కటి చిరునవ్వుతో టెంట్ నుంచి బయటకొచ్చే జగన్‌ను చూసుకున్న తరువాతే వారు ముందుకు కదులుతున్నారు. జై జగన్ అంటూ నినదిస్తూ బస్సుయాత్రతో మమేకమై పోతున్నారు.

అందరిలో ఒకడిగా..

'మేమంతా సిద్ధం' యాత్రలో ముఖ్యమంత్రి జగన్ ప్రజలతో కలుస్తున్న తీరు అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. బస దగ్గరికి వచ్చిన వారందరినీ పలుకరించి వారి కష్టసుఖాలు తెలుసుకున్న తరువాత మాత్రమే సీఎం జగన్ యాత్రను చేపడుతూండటం గమనార్హం. తమ కష్టాలు తీర్చిన నేతకు కృతజ్ఞత చెప్పాలని వచ్చిన వారు ఏ ఒక్కరినీ నిరాశ పరచరాదన్నదే జగన్ ఆలోచనగా కనిపిస్తోంది. ఈ జన సందోహంలోనే ఎవరైనా తమ కష్టాలు చెప్పుకునేందుకు ముందుకొస్తే వారి బాధను ఆసాంతం వినడం మాత్రమే కాదు.. అక్కడికక్కడే ఆ సమస్య పరిష్కారానికి తగిన ఆదేశాలు, సూచనలు చేసేస్తున్నారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్. ఈ క్రమంలో చాలా సందర్భాల్లో సీఎం జగన్‌తో ఫొటో దిగేందుకు ప్రజలు, అభిమానులు పట్టుబట్టడం వారి అభిమానానికి, పట్టుదలకు ముఖ్యమంత్రి సైతం చాలాసార్లు ఓడిపోతున్నారు కూడా. అడిగిన వారందరితో సెల్ఫీలు దిగిన తరువాతే ముందుకు కదులుతున్నారు.

జనమే స్టార్ క్యాంపెయినర్లు..

బస్సు యాత్రలో చివరి అంకం బహిరంగ సభ. రోజూ జరిగే

వివరాలు 2లో..

చంద్రబాబు హయాంలో
పింఛన్లకు అల్లాడేవారు..!

ఏపీ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోసాని కృష్ణ మురళి

అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :

చంద్రబాబు హయాంలో రెండు మూడు రోజుల సమయం పట్టేదని.. పింఛన్ కోసం వెళ్లి ఎంతో మంది చనిపోయారని ఏపీ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోసాని కృష్ణ మురళి తెలిపారు. రాష్ట్రంలో పింఛన్ల పంపిణీ సక్రమంగా జరగకుండా అడ్డుకుంటున్నారని చంద్రబాబును ఆయన విమర్శించారు. వాలంటీర్లు పింఛన్ దారులకు దేవుళ్లుగా కనిపించారన్నారు. ఎవరైనా ఒక పార్టీ పెట్టి, మేనిఫెస్టో ప్రజల ముందు పెట్టి ముఖ్యమంత్రి అవుతారు.. చంద్రబాబు అలా చేయరు.. టీడీపీలోకి వచ్చి ఎన్టీఆర్ గెలిపించిన వందల మందిని కొనుగోలు చేశారని విమర్శలు గుప్పించారు. టీడీపీని కబ్జా చేశారు.. ఎన్టీఆర్ కోర్టుకు వెళ్తే పార్టీ చంద్రబాబుదే అని తీర్పు ఇచ్చారని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి కోసం ఎన్టీఆర్‌ను, రాజకీయ భవిష్యత్ కోసం వంగవీటి రంగాను చంపారని.. జగన్‌ను

వివరాలు 2లో..

ఏపీలో ఎన్నికల కమిషన్
ముమ్మర ఏర్పాట్లు..
ఈసీకి భారీగా ఫిర్యాదులు

అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :

ఆంధ్రప్రదేశ్?లో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ఎన్నికల కమిషన్ అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్రంలో లోక్ సభతో పాటు అసెంబ్లీకి కూడా ఎన్నికలు జరుగుతూ ఉండటంతో పగడ్బందీగా ఎన్నికల నిర్వహణకు సిద్ధమవుతున్నారు. ఎన్నికల కోడ్ అమల్లో వచ్చిన నాటి నుంచి ప్రత్యేక బృందాలతో ఎక్కడ ఎలాంటి గొడవలు గాని, హింసాత్మక ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఎక్కడైనా హింసాత్మక ఘటనలు జరిగితే వాటిపై రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా తక్షణమే చర్యలు చేపడుతున్నారు. ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండటంతో జిల్లాల వారీగా కూడా చేస్తున్న ఏర్పాట్లపై ఇప్పటికే క్షేత్రస్థాయి పర్యటన కూడా చేస్తున్నారు. ఎన్నికల్లో శాంతిభద్రత సమస్య తలెత్తకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో భద్రతపై కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు ఇప్పటికే రాష్ట్ర అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల సరిహద్దుల వద్ద చెక్ పోస్టుల ఏర్పాటుతోపాటు ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్?లు ఏర్పాటు చేశారు. అంతఃరాష్ట్ర సరిహద్దుల వద్ద కూడా తనిఖీలు మమ్మరం చేశారు. సరిహద్దు రాష్ట్రాల పోలీసు ఉన్నతాధికారులతో

వివరాలు 2లో..

వాలంటీర్లు రాజీనామా చేయాలని
వైసీపీ నేతలు ఒత్తిడి చేస్తున్నారు

ఏపీలో పెన్షన్ల దుమారం

పెన్షన్ల విషయంలో ప్రభుత్వం ప్రజల ప్రాణాలు తీస్తోందన్న చంద్రబాబు

పెన్షన్లపై రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం

నర్సాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :

టీడీపీ అధినేత చంద్రబాబు ప్రజాగళం యాత్రలో భాగంగా ఉభయ గోదావరి

వివరాలు 2లో..

ప్రజలు మార్పు ఆశిస్తున్నారు

ఏపీ బీజేపీ చీఫ్ పురందేశ్వరి

ఎన్డీఏ కూటమి వైపు రాష్ట్ర ప్రజలు ఉన్నారని ఆశాభావం

విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :

రాష్ట్రంలో ఉన్న పరిస్థితుల దృష్ట్యా ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఏపీ బీజేపీ చీఫ్ దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. మే 13తర్వాత రాష్ట్రంలో మార్పు మొదలు అవుతుందని, మార్పు కోరుకునే ప్రతి ఒక్కరూ ఎన్ డి ఏ కూటమికి మద్ధత్తు పలకాలన్నారు. దేవాదాయ శాఖలో పనిచేసే ఉద్యోగులను ఎన్నికల విధుల్లో తీసుకోవాలని ఎన్నికల కమిషన్ భావిస్తోందన్నారు. వచ్చేది వుత్తరాయనం పండుగలు సీజన్ కాబట్టి భక్తులకు ఇబ్బందులు లేకుండా ఎన్నికల విధుల నుంచి ఎండోమెంట్ ఉద్యోగులకు వెసులుబాటు కల్పించాలన్నారు పురంధేశ్వరి. ఐదేళ్ల ప్రభుత్వ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని ఆమె వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ప్రతీ వ్యక్తిపై రూ. 2 లక్షల భారం ఉందని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర సచివాలయం, గనులను తాకట్టు పెట్టేందుకు సీఎం జగన్ రెడీ అవుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో నాణ్యత లేని మద్యం అమ్ముతున్నారని,

వివరాలు 2లో..

తెలుగు భాషలో మొదటి టెలివిజన్ వ్యాఖ్యాత..
శాంతి స్వరూప్ కన్నుమూత..

అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్

నమస్కారం.. ఈ రోజు వార్తల్లో ముఖ్యాంశాలు..

హైదరాబాద్? విశ్వం వాయిస్ న్యూస్ :

బాలల దినోత్సవం సందర్భంగా లాల్ బహదూర్ స్టేడియంలో బాలల దినోత్సవాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎన్ టీ రామారావు ప్రారంభించారు.. తెలుగు టీవీ చరిత్రలో తొలిసారి ప్రసారమైన వార్తల్లోని ముఖ్యాంశాలు ఇవి.. దూరదర్శన్ చానల్ లో సాయంత్రం 7 గంటలకు 1983 నవంబర్ 14వ తేదీన ప్రసారమైన ఈ వార్తలు బులిటెన్ ప్రారంభం అయ్యింది. అప్పట్లో

వివరాలు 2లో..

విశాఖ ఆర్కేబీచ్ తీరంలో
విషపూరిత జెల్లీఫిష్..
మత్స్యసంపదకు పెనుముప్పు!

నిన్న విశాఖ తీరం వెంబడి పర్యటించిన శాస్త్రవేత్తల బృందం

వేగంగా సంతతిని పెంచుకునే ఈ జెల్లీఫిష్ ప్రాణాంతకం

తేలియాడే బెలూన్‌లా కనిపించే దీని పొడవు ఐదు సెంటీమీటర్లు మాత్రమే

విశాఖపట్నం విశ్వం వాయిస్ న్యూస్ :

విశాఖపట్టణం ఆర్కేబీచ్‌లో విషపూరితమైన జెల్లీఫిష్ సంతతిని పరిశోధకులు గుర్తించారు. వీటి సంతతి ఇంకా పెరిగితే మత్స్యపరిశ్రమ దెబ్బతినడంతో పాటు పర్యాటకం కూడా ప్రమాదంలో పడే అవకాశం ఉందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. సముద్రతీర ప్రాంతాల్లో అంతరించిపోతున్న మత్స్యజాతులపై పరిశోధనలు చేస్తున్న బృందం నిన్న విశాఖలో పర్యటించింది. ఈ సందర్భంగా ఆర్కేబీచ్‌లో ఈ ప్రమాదకర జెల్లీఫిష్‌ను గుర్తించారు. దీనిని మావ్ స్టింగర్ లేదంటే పర్పుల్-స్ట్రిప్డ్ జెల్లీఫిష్‌గా వ్యవహరిస్తారు. దేశంలోని తీర్పు తీరంలో అరుదుగా కనిపించే జెల్లీఫిష్ మూడు నుంచి ఐదు సెంటీమీటర్ల పొడవు ఉంటుంది. తేలియాడే బెలూన్‌ను పోలి ఉండే ఊదారంగులో ఉన్న జెల్లీఫిష్ జాతులను చూసిన శాస్త్రవేత్తలు ఆశ్చర్యపోయారు. రుషికొండ వద్ద ఇసుక బీచ్‌లో రాళ్ల మధ్య నీటిలో వీటిని గుర్తించారు. ఇవి విరేచనాలు, నొప్పి, వాంతులు, అనాఫిలాక్టిక్ షాక్ వంటి అనారోగ్య సమస్యలకు కారణమవుతాయని

వివరాలు 2లో..

వైఎస్ఆర్ బిడ్డగా పోటీ

కడపలో వివేకా హంతకులను ఓడించండి

బస్సు యాత్రలో వైఎస్.షర్మిల

కడప, విశ్వం వాయిస్ న్యూస్ :

వైఎస్.వివేకానందరెడ్డి హంతకులను ఓడించాల్సిన అవసరం ఉందని పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల అన్నారు. వైఎస్ఆర్ జిల్లా బద్వేలు నియోజకవర్గం కాశినాయన మండలం అమగంపల్లెలో శుక్రవారం ఆమె బస్సు యాత్ర ప్రారంభించారు. అక్కడి నుంచి కలసపాడుకు చేరుకుని సెయింట్ పాల్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం పోరుమామిళ్ల, బి.కోడూరు, బద్వేలు, అట్లూరు మండలాల్లో బస్సు యాత్ర తొలిరోజు సాగింది. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ వివేకానందరెడ్డి హంతకులను కాపాడేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తన పదవిని వాడుకుంటున్నారని విమర్శించారు. హంత కులను చట్ట సభలకు వెళ్లనీయకుండా చూడాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, హత్యా రాజకీయాలకు స్వస్తి పలకాలన్నా జగన్‌ను ఓడించాలని కోరారు. వైఎస్ఆర్ బిడ్డగా కడప ఎంపీగా పోటీ చేస్తున్నానని, దీనికి కారణం జగనేనని అన్నారు. బాబాయిని చంపిన హంతకుడుకి మళ్లీ సీటు ఇచ్చారని, హంతకులను కాపాడుతున్నారని విమర్శించారు. న్యాయం ఒకవైపు, అధికారం మరోవైపు ఉందన్నారు. అధర్మం వైపు నిలబడ్డ అవినాష్‌రెడ్డి కావాలో? న్యాయం వైపు నిలబడ్డ వైఎస్ షర్మిల కావాలో? ప్రజలు నిర్ణయించుకోవాలని కోరారు.

బిజెపికి రాష్ట్రాన్ని తాకట్టు పెట్టిన జగన్

ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రాన్ని బిజెపికి తాకట్టుపెట్టారని, విభజన హామీల్లో ఒక్కటీ అమలు కాలేదని షర్మిల అన్నారు. ప్రత్యేక హోదా లేదు, కడప ఉక్కు పరిశ్రమ కూడా లేదని తెలిపారు. కడప ఉక్కు పరిశ్రమను శంకుస్థాపనల ప్రాజెక్టుగా మార్చారని విమర్శించారు. ముఖ్యమంత్రి అయ్యాక జగన్ రెండుసార్లు శంకుస్థాపన

వివరాలు 2లో..

ఎడిటర్ వాయిస్

మొట్టికాయ!

పదే పదే తప్పుడు ప్రకటనలతో ప్రజలను మోసగిస్తున్న పతంజలి ఆయుర్వేద సంస్థ అధిపతులు రామ్‌దేవ్ బాబా, బాలకృష్ణలకు దేశ అత్యున్నత న్యాయస్థానం ఘాటుగా చీవాట్లు పెట్టింది. బూకరింపు ధోరణితో అశాస్త్రీయ ప్రకటనలు గుప్పించటాన్ని తీవ్రంగా విమర్శించింది. నిర్ధారణ కాని అంశాలను ప్రచారంలో పెట్టొద్దని గతంలో ఇచ్చిన ఆదేశాలను బేఖాతరు చేయటంపై కర్రు కాల్చి వాత పెట్టింది. ఈ దశలో తప్పయిపోయిందని, మళ్లీ అలా చేయబోమని రామ్‌దేవ్, బాలకృష్ణ క్షమాపణలు చెప్పటానికి సిద్ధపడినా, సుప్రీం అందుకు ససేమిరా అంది. ఆదేశాల ఉల్లంఘనకు తగిన పర్యవసానాలను ఎదుర్కోవటానికి సిద్ధంగా ఉండమని హెచ్చరించింది. పతంజలి సంస్థ అశాస్త్రీయమైన మందులను అద్భుత ఔషధాలుగా ప్రచారం చేసుకుంటూ ఉంటే- కేంద్ర ప్రభుత్వం చూసీచూడనట్టు వ్యవహరించటాన్నీ ధర్మాసనం తప్పు పట్టింది. ఈ వైఖరి దేశ ఆరోగ్య ప్రమాణాలపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని, ఇది అభిలషణీయం కాదని పేర్కొంది. పాలకుల అండా కండా చూసుకొని, పదేళ్లుగా బరితెగించినట్టుగా వ్యవహరిస్తున్న రామ్‌దేవ్‌ను న్యాయస్థానం ఇలా నిలేసి, కడిగేయడం అభినందనీయం.

పదిహేనేళ్ల క్రితం ఒక సాధారణమైన యోగా శిక్షకుడిగా తెలిసిన రామ్‌దేవ్ బాబా- 2006లో సహాధ్యాయి బాలకృష్ణతో కలిసి పతంజలి పేరుతో స్థాపించిన ఆయుర్వేద ఉత్పత్తులతో అనతికాలంలోనే వేల కోట్ల వ్యాపారానికి పడగలెత్తాడు. అల్లోపతి వైద్యాన్ని, వైద్యులను తూలనాడడం, ఇతరత్రా వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం ద్వారా తరచూ వార్తల్లోకి ఎక్కాడు. పటాటోప మాటలతో, ప్రకటనలతో తన ఉత్పత్తులకు అమిత ప్రచారం కల్పించాడు. 2016లో "పుత్రజీవన్ బీజ్" పేరిట ఓ ఉత్పత్తిని మార్కెట్లోకి విడుదల చేసి, దానిని వాడితే "మగపిల్లలు" పుట్టడం గ్యారంటీ అని ప్రచారం చేశారు. కోవిడ్ కాలంలో కొరొనిల్ పేరిట టాబ్లెట్లు తీసుకొచ్చి, కోవిడ్‌కి ఇదే అసలైన ఔషధమని, ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా ధృవీకరించిందని అబద్ధాలు వల్లించారు. ఈ టాబ్లెట్ల విడుదల కార్యక్రమంలో అప్పటి కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి హర్షవర్ధన్ పాల్గొనటం పలు విమర్శలకు తావిచ్చింది. మొదటినుంచీ భారతీయ జనతా పార్టీ దన్నుగా ఉన్న రామ్‌దేవ్ ఆ పార్టీ అజెండాకు అనుగుణంగా అనేకసార్లు వివాదస్పద ప్రకటనలు చేశాడు. అల్లోపతి వైద్యాన్ని తీవ్రాతితీవ్రంగా తూలనాడ్డమే కాదుబీ పతంజలి ప్రకటనలు ఇచ్చినప్పుడూ ఆ ధోరణి కొనసాగించాడు.

మందుల మీద ఎలాంటి క్లినికల్ ట్రయల్సూ నిర్వహించని సంస్థ %--% ఇంత అడ్డుగోలుగా రెచ్చిపోవడం ఏమిటని తొలినుంచీ ప్రశ్నలూ ఫిర్యాదులూ వెల్లువెత్తుతూనే ఉన్నాయి. కానీ, సంబంధిత కేంద్ర మంత్రిత్వ శాఖలు కొంచెం కూడా పట్టించుకోలేదు. పైగా కోవిడ్ కాలంలో ప్రధాని మోడీ సహా కాషాయ దళానికి చెందిన పలువురు మంత్రులు- వైరస్‌ని నివారించటానికి ఆవుపేడ రాసుకొండి, హనుమాన్ చాలీసా పఠించండి అంటూ దేశానికి ప్రబోధించారు. అలాంటి ఆలోచనాతీరు ఆవహించిన బీజేపీ ఏలికల హయాంలో రామ్‌దేవ్ ప్రచార పర్వానికి అడ్డూఅదుపూ లేకుండా పోయింది. కొన్ని సందర్భాల్లో ఆ పార్టీ ప్రభావిత సంస్థలు పతంజలి ఉత్పత్తులను శభాష్ అంటూ సమర్థించాయి కూడా!

ఈ పరిస్థితుల్లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ) పతంజలి ఉత్పత్తుల అబద్ధపు ప్రచారంపై సుప్రీంకోర్టును ఆశ్రయించింది. కేసు పూర్వపరాలను పరిశీలించిన కోర్టు- మీడియాలో తప్పుడు ప్రకటనలను ఆపాలని 2023 నవంబరు 21వ తేదీన రామ్‌దేవ్ బృందాన్ని ఆదేశించింది. ఉత్పత్తుల గురించి అవాస్తవాలు చెప్పి, ప్రజలను మోసగించొద్దని సూచించింది. కానీ, రామ్‌దేవ్ బాబా సంస్థ ఆ మాటలను పెడచెవిన పెట్టి, మళ్లీ ప్రకటనలు గుప్పించింది. ఈ బాధ్యతారాహిత్యాన్ని, బరితెగింపునూ సుప్రీం తీవ్రంగా పరిగణించి, రామ్‌దేవ్, బాలకృష్ణ తమ ముందు స్వయంగా హాజరు కావాలని ఆదేశించింది. తమ సంస్థ మీడియా విభాగం కారణంగా తప్పు జరిగిందని ఒకసారి, 1954 నాటి ఔషధ ప్రమాణాల చట్టంలోనే లోపం ఉందని మరోసారి బాలకృష్ణ నెపాలు వేయబోతే, ధర్మాసనం దండిగా మొట్టికాయలు వేసింది. చివరాఖరున వాళ్లిద్దరూ క్షమాపణలు చెప్పటానికి సిద్ధపడినా, కోర్టు ఒప్పుకోలేదు. అబద్ధాలూ, బుకాయింపులతో వ్యవస్థలను అస్తవ్యస్తం చేస్తున్న కాషాయ పరివారానికి, వారి సమర్థకులకు సుప్రీం ఆదేశం ఒక హెచ్చరిక.

ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేసిన కాంగ్రెస్

కాంగ్రెస్ శుక్రవారం 'న్యాయ్ పాత్ర' పేరుతో తన ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేసింది. ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో సీనియర్ నేతల సమక్షంలో కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే ఈ మెనిఫెస్టోను విడుదల చేయడం జరిగింది. రాబోయే ఐదేళ్లకు తన విజన్ డాక్యుమెంట్‌ను హస్తం పార్టీ ఆవిష్కరించింది. ఈ కార్యక్రమంలో రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, చిదంబరం తదితర కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. కాగా, శనివారం పార్టీ జైపూర్, హైదరాబాద్‌లలో ఒక్కొక్కటి చొప్పున రెండు 'మేనిఫెస్టో లాంచ్ మెగా ర్యాలీలను' నిర్వహించనుంది. అయితే, ఈ గ్రాండ్ ఓల్డ్ పార్టీ ఇప్పటికే 25 హామీలను వెల్లడించిన విషయం తెలిసిందే. దీనిని 'పాంచ్ న్యాయ్' లేదా న్యాయానికి ఐదు స్తంభాలు అని కాంగ్రెస్ పార్టీ చెబుతోంది. ఈ ఐదు స్తంభాలలో ఒక్కొక్క దాని కింద ఐదు 'గ్యారంటీలు' ఉన్నాయి. 'యువ న్యాయ్' (యువతకు), 'నారీ న్యాయ్' (మహిళలకు), 'కిసాన్ న్యాయ్' (రైతుల కోసం), 'శ్రామిక్ న్యాయ్' (కార్మికులకు) మరియు 'హిస్సేదారి న్యాయ్' (జనాభా నిష్పత్తి ప్రకారం అవకాశాలు). మెనిఫెస్టో విడుదల సందర్భంగా కాంగ్రెస్ చీఫ్ ఖర్గే మాట్లాడుతూ.. మోదీ పాలనలో అన్ని వర్గాలకు అన్యాయం జరిగిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రాగానే అభివృద్ధి కొనసాగిస్తామన్నారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కులగణన చేపడతామని హామీ ఇచ్చారు. అలాగే పేద మహిళలకు ఏడాదికి రూ. లక్ష అందిస్తామని తెలిపారు. కిసాన్ న్యాయ్ పేరుతో రైతులను ఆదుకుంటామని స్పష్టం చేశారు. కనీస మద్దతు ధర చట్టం తీసుకువస్తామన్నారు. మరోవైపు అధికార బీజేపీ సైతం దాని మేనిఫెస్టో కమిటీ సమావేశాన్ని నిర్వహించింది. 27 మంది సభ్యులు ఉన్న ఈ ప్యానెల్‌కు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వం వహిస్తున్నారు.

లోక్ సభ ఎన్నికలు 2024 తాలూకు దశల వారీ షెడ్యూల్

మొదటి దశ- ఏప్రిల్ 19
రెండో దశ- ఏప్రిల్ 26
మూడో దశ- మే 7
నాలుగో దశ- మే 13
ఐదో దశ- మే 20
ఆరో దశ- మే 25
ఏడో దశ- జూన్ 1
మొత్తం 543 లోక్‌సభ స్థానాలకు జూన్ 4న ఓట్ల లెక్కింపు జరగనుంది.

ఘనంగా బాబు జగ్జీవన్ జయంతి వేడుకలు

రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్: డాక్టర్ బాబు జగజీవన్ రావ్ జయంతిని మండలంలోని చెల్లూరు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. తార్ల సుధీర్ బాబు మాదిగ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి గ్రామంలోని అన్ని సామాజిక వర్గాల పెద్దలు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. తొలుతగా జగజీవన్ రామ్ చిత్రపటానికి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ జగజీవన్ రామ్ కుల వివక్ష పై చిన్నతనం నుండి పోరాటం సాగించారన్నారు. 40 సంవత్సరాల పార్లమెంటేరియన్ గా దేశ ఉప ప్రధానిగా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి జగ్జీవన్ రామ్ చేసిన కృషి నిరూపమానమన్నారు. అనంతరం అల్పాహార విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచులు నూనె ఏసుబాబు, మోరంపూడి రాజకుమార్ ,ముత్యాల సాయిరామ్ ,జనసేన నాయకులు గొల్లపల్లి వెంకటరమణ ,దాలిపర్తి శ్రీనివాస్ ,ఆనంద్, సతీష్, కాదా శ్రీను ,యూత్ సభ్యులు,బూరచిన్న, పలివెల దుర్గాప్రసాద్, వేమగిరి సురేష్ ,తాతపూడి దొరబాబు, గంధం ప్రసాద్, పలివెల చిన్న ,అబ్బులు, సముద్రంపూడి లీలా కృష్ణ, లంక రవి తోపాటు, చిన్నారులు పాల్గొన్నారు.

బిజినెస్ వాయిస్

వరుసగా ఏడోసారి వడ్డీరేట్లు యథాతథం

ముంబయి : వరుసగా ఏడోసారి కీలక వడ్డీరేట్లను యథాతథంగా కొనసాగిస్తున్నట్లు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. ఆర్థిక నిపుణుల ముందస్తు అంచనాలకు అనుగుణంగానే ఆర్‌బిఐ ఈ ప్రకటన చేసింది. ఆర్‌బిఐ ద్వైమాసిక ద్రవ్య పరపతి విధాన సమీక్ష సమావేశ నిర్ణయాలను గవర్నర్ శక్తికాంత దాస్ శుక్రవారం వెల్లడించారు. శక్తికాంత దాస్ మాట్లాడుతూ %%. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా మరోసారి కీలక వడ్డీరేట్లను యథాతథంగా కొనసాగించిందన్నారు. రెపోరేటును 6.5 శాతం వద్ద స్థిరంగా ఉంచుతున్నట్లు ప్రకటించారు. వరుసగా ఏడోసారి ఎలాంటి మార్పు లేకపోవడం గమనార్హం.

త్వరలో యుపిఐతో నగదు డిపాజిట్

యుపిఐ సాంకేతికతను మరింత విస్తరించాలని ఆర్‌బిఐ నిర్ణయించింది. తాజాగా నగదు డిపాజిట్లను సైతం యుపిఐ ద్వారా చేసే సదుపాయాన్ని త్వరలో తీసుకురానున్నట్లు శక్తికాంత దాస్ తెలిపారు. ఆర్‌బిఐ ద్రవ్య పరపతి విధాన కమిటీ మూడు రోజుల సమావేశాల అనంతరం శుక్రవారం దాస్ మీడియాతో మాట్లాడుతూ.. ఇప్పటి వరకు క్యాష్ డిపాజిట్ మిషన్ (సిడిఎం) లో డెబిట్ కార్డు ద్వారా మాత్రమే నగదు డిపాజిట్ చేసే వెసులుబాటు ఉంది. త్వరలో యుపిఐని ఉపయోగించి కూడా సిడిఎంలో డబ్బును జమ చేసే వెసులుబాటును తీసుకొస్తున్నట్లు దాస్ తెలిపారు. దీనికి సంబంధించిన మార్గదర్శకాలను త్వరలో ప్రకటిస్తామన్నారు. గతంలో డెబిట్ కార్డ్ సాయంతో ఎటిఎంల్లో నగదు ఉపసంహరించుకునే వీలుండేదని.. యుపిఐ రాకతో కార్డ్ లేకుండా నగదు పొందే సౌలభ్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. అలాగే యుపిఐతోనూ త్వరలో నగదు డిపాజిట్లు చేసుకోవచ్చన్నారు. వరుసగా ఏడో సారి కీలక వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగించాలని నిర్ణయించామన్నారు. రెపో రేటును 6.5 శాతంగానే కొనసాగించాలని ఆర్‌బిఐ భావించిందన్నారు.

సరికొత్త అధ్యాయంగా సీఎం జగన్ 'మేమంతా సిద్ధం'

(మొదటిపేజీ తరువాయి)

ఈ సమావేవం కోసం లోక్‌సభ నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ప్రజలు తండోపతండాలుగా తరలి వస్తున్నారు. ఇలా వచ్చిన జనాలకు నిర్వహకులు చేసిన ఏర్పాట్లు ఏమాత్రం చాలని పరిస్థితి. ఇక సీఎం బస్సు సభా ప్రాంగణానికి రాగానే రణ నినాదంలా జై జగన్ నినాదం వినిపిస్తుంది. ముఖ్యమంత్రి స్టేజీ మీద నుంచి ర్యాంప్‌పై నడుస్తుంటే జనాలు ఉర్రూతలూగిపోతున్నారు. అభిమానుల కేరింతలు.. ఈలలు, కరతాళ ధ్వనులు.. నినాదాలతో సభా ప్రాంగణం మొత్తం పండుగ వాతావరణం ఏర్పడిపోతోంది. జగన్ స్పీచ్ స్టార్ట్ అవుతుంది. ముఖ్యమంత్రి ప్రతీ మాటకు జనం నుంచి అదే స్థాయిలో రియాక్షన్. అది రాజకీయ స్పీచ్ కాదు.. జుగల్బందీలా కొనసాగే డిస్కషన్. ఉదయం నుంచి ఎదురుచూసిన జనానికి సీఎం జగన్ మాట్లాడిన మాటలు టానిక్‌గా ఉంటాయి. సభ పూర్తయ్యాక రెట్టించిన ఉత్సాహంతో ముఖ్యమంత్రి జగన్ చెప్పిన మాటలను తమ ఊరికి మోసుకెళ్తారు. అక్కడ సభ గురించి చర్చపెడతారు. సీఎం జగన్ చెప్పినట్లు వారే స్టార్ క్యాంపేనర్లుగా పథకాలను ప్రజలకు వివరిస్తారు. ఆయనపై జరిగే కుట్రలను ప్రజాకోర్టులో ఎండగడతారు. మేమంతా సిద్ధం బస్సుయాత్ర.. ఎన్నికల యాత్ర కాదు. రాజకీయ ప్రకటనల కోసం చేస్తున్న ప్రయాణం కాదు. ఇది ఓ ప్రజా నాయకుడు ప్రజలతో మమేకమవుతున్న అపురూప ఘట్టం

చంద్రబాబు హయాంలో పింఛన్లకు అల్లాడేవారు..!

(మొదటిపేజీ తరువాయి)

రాజకీయంగా సమాధి చేయడం కోసం 23 మంది ఎమ్మెల్యేలను వందల కోట్లు ఖర్చు పెట్టి కొనుగోలు చేస్తున్నారని ఆరోపించారు. కాపులను రౌడీలు, గుండాలు అని తిట్టిన చంద్రబాబు ఇప్పుడు కాపులను లొంగదీసుకోవడం కోసం పవన్ కళ్యాణ్‌ను పక్కన పెట్టుకున్నారని విమర్శించారు. చంద్రబాబు ఇంట్లో ఖాళీగా కూర్చోరని%%% కులాల మధ్య, మతాల మధ్య చిచ్చు పెడతారని పోసాని ఆరోపణలు చేశారు. ఇంట్లో ఖాళీగా కూర్చోని చంద్రబాబు పింఛన్ దారులను ఇబ్బందులకు గురి చేశారన్నారు. 60, 70 లక్షల ఫించన్ దారులు జగన్‌కు ఓటేస్తారేమోనని అని కుట్రలు చేశారన్నారు. ఆంధ్ర దేశానికి క్యాన్సర్ గడ్డ నిమ్మగడ్డ అంటూ తీవ్రంగా వ్యాఖ్యానించారు. ఎవరైనా సచివాలయంకు వచ్చి పెన్షన్ తీసుకుకోవాల్సిందే అని ఎన్నికల కమిషన్‌తో ఆదేశాలు జారీ చేయించారన్నారు. చంద్రబాబు జైల్లో ఉన్నప్పుడు సకల సౌకర్యాలు అనుభవించారని.. జైల్లో ఏసీ, ఇంటి భోజనం అన్ని తెప్పించుకున్నారన్నారు. కుంటి, గుడ్డి, లెప్రసి ఉన్నవాళ్లు అనే జాలి, దయ చంద్రబాబుకు ఉండదన్నారు. నారా చంద్రబాబు, లోకేష్, బాలకృష్ణ, పవన్ కళ్యాణ్ అందరూ ఒకే మనస్తత్వం కలవారని.. ఒకేలా ఆలోచిస్తారన్నారు.

వాలంటీర్లు రాజీనామా చేయాలని వైసీపీ నేతలు ఒత్తిడి చేస్తున్నారు:

(మొదటిపేజీ తరువాయి)

జిల్లాలలో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మార్చి 30న పెన్షన్ల విషయంలో ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని, కానీ పెన్షన్ల విషయంలో ప్రభుత్వం ప్రజల ప్రాణాలు తీస్తోందని మండిపడ్డారు. పెన్షన్ల అంశంలో రాజకీయాలు చేస్తూ ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని అన్నారు. వాలంటీర్లు రాజీనామా చేయాలని వైసీపీ నేతలు ఒత్తిడి చేస్తున్నారని ఆరోపించారు. వాలంటీర్లపై అక్రమ కేసులు పెట్టి జీవితాలు నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. తండ్రి వైఎస్, బాబాయ్ వివేకా చనిపోయినప్పుడు జగన్ రాజకీయ లబ్ధి పొందారని, ఇప్పుడు పెన్షన్ల విషయంలోనూ శవరాజకీయాలు చేస్తూ లబ్ధి పొందాలని చూస్తున్నారని చంద్రబాబు విమర్శించారు.

ప్రజలు మార్పు ఆశిస్తున్నారు

(మొదటిపేజీ తరువాయి)

దాని వల్ల చాలా కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. విశాఖ కేజీహెచ్‌లో 534 మంది మద్యం తాగి అనారోగ్యం పాలయ్యారని, వారిలో 200 మంది చనిపోయేలా ఉన్నారని పురంధేశ్వరి తెలిపారు.

ఏపీలో ఎన్నికల కమిషన్ ముమ్మర ఏర్పాట్లు.. ఈసీకి భారీగా ఫిర్యాదులు

(మొదటిపేజీ తరువాయి)

ఆంధ్రప్రదేశ్ పోలీసు ఉన్నతాధికారులు ఇప్పటికే సమావేశాలు ఏర్పాటు చేశారు. కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత అక్రమంగా తరలిస్తున్న నగదు, మద్యం, డ్రగ్స్, బంగారాన్ని సీజ్ చేస్తున్నారు. ఇక రాష్ట్రంలో వివిధ కారణాల చేత ఆయుధాలు లైసెన్సులు తీసుకున్న వారి వద్ద నుంచి గన్ లు, ఇతర ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 8,681 లైసెన్స్ ఆయుధాలు స్వాధీనం చేసుకున్నట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించింది. మరో 17 ఆయుధాలను స్వాధీనం చేసుకోవాల్సి ఉంది.

పోలీసుల తనిఖీల్లో బయటపడుతున్న నగదు..

ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత అంతర్రాష్ట్ర సరిహద్దుల వద్ద 150 చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. రాష్ట్రం లోపల 148 చెక్ పోస్టులను ఏర్పాటు చేసి తనిఖీలు చేస్తున్నారు. ఈనెల 5వ తేదీ వరకు ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులపై ఉన్న బ్యానర్లు, పోస్టర్లు, వాల్ పెయింటింగులు తొలగించారు. ఎన్నికలకు సంబంధించి జరిగిన హింసలో ఒకరు మరణించగా, 31 మంది గాయపడినట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి మీనా వెల్లడించారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన వారిపై 247 ఎఫ్ఐఆర్?లు నమోదు చేశారు. సి -విజిల్ యాప్ ద్వారా భారీగా ఫిర్యాదులు వస్తున్నాయి. వచ్చిన ఫిర్యాదులను త్వరితగతన పరిష్కరిస్తూ పెండింగ్ లేకుండా చూస్తున్నారు. ఇప్పటి వరకు సి %--% విజిల్ యాప్ ద్వారా 7838 ఫిర్యాదులు అందాయి. పోలీసుల తనిఖీల్లో అక్రమంగా తరలిస్తున్న రూ. 17 కోట్ల 85 లక్షల నగదు సీట్ చేశారు. 882 లీటర్ల లిక్కర్ స్వాధీనం చేసుకున్నారు. 163 గ్రాముల డ్రగ్స్,1236 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. అక్రమంగా పట్టుబడిన వాటికి సంబంధించి 4337 ఎఫ్ఐఆర్?లు నమోదయ్యాయి. ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరిస్తున్నారు.

తెలుగు భాషలో మొదటి టెలివిజన్ వ్యాఖ్యాత.. శాంతి స్వరూప్ కన్నుమూత..

(మొదటిపేజీ తరువాయి)

ఒక సంచలనం.. వాటిని లైవ్ లో చదివి వినిపించింది, ఇప్పుడు చాలా మంది న్యూస్ రీడర్లు గురువుగా భావించే శాంతి స్వరూప్, ఇక లేరు.. జీవన, సాహిత్య సారాన్ని అవపోసన పట్టి యాంకర్ బాధ్యతను సమర్థంగా నిర్వహించారు. 2011లో పదవీ విరమణ చేసే వరకూ ఆయన వార్తలు చదివారు.. తెలుగు దూరదర్శన్ పేరు చెప్పగానే అందరికీ గుర్తు వచ్చేది శాంతి స్వరూప్.. పేరుకు తగ్గట్టుగా మాటల్లో చేతల్లో ఆయన శాంతి స్వరూపుడే.. వార్తలు సమాచారం జాబులు, జవాబులు, ధర్మ సందేహాలు కార్యక్రమం.. ఇలా దేనినైనా ప్రేక్షకుల మదిలోకి ప్ర'శాంతం'గా చొచ్చుకుపోయేలా చేశారు..

విశాఖ ఆర్కేబీచ్ తీరంలో విషపూరిత జెల్లీఫిష్..

(మొదటిపేజీ తరువాయి)

శాస్త్రవేత్తలు తెలిపారు. శరీరంపై వచ్చే మచ్చలు ఏళ్ల తరబడి అలాగే ఉండిపోతాయని పేర్కొన్నారు. వీటి పునరుత్పత్తి రేటు ఎక్కవ కావడం వల్ల అతి తక్కువ సమయంలోనే ఇవి సంతతిని పెంచేసుకుంటాయని పేర్కొన్నారు.

వైఎస్ఆర్ బిడ్డగా పోటీ

(మొదటిపేజీ తరువాయి)

చేశారే తప్ప, కార్యరూపం దాల్చలేదని తెలిపారు.

వివేకాను చంపిన వారికి, షర్మిలకు మధ్య పోటీ : సునీత

తన తండ్రి, మాజీ మంత్రి వైఎస్.వివేకానందరెడ్డిని చంపిన వారికి, షర్మిలకు మధ్య కడప పార్లమెంట్ స్థానంలో పోటీ జరుగుతోందని వివేకా కుమార్తె వైఎస్.సునీత అన్నారు. షర్మిలను ఎంపీ చేయాలని తన తండ్రి ఎంతగానో తాపత్రయపడ్డారని తెలిపారు. రాజకీయ ప్రయోజనాల కోసమే తన తండ్రిని క్రూరంగా హత్య చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పెదనాన్న వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ఉంటే దీన్ని సహించేవారా? పదవుల కోసం తమ్ముడిని చంపితే చూసి తట్టుకొనేవారా? అని అన్నారు. కడప ఎంపీగా షర్మిలను దీవించి అవినాశ్‌రెడ్డిని ఓడించాలని కోరారు. బస్సు యాత్రలో పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి, బద్వేలు కాంగ్రెస్ అభ్యర్థి ఎన్‌డి.విజయజ్యోతి, డిసిసి అధ్యక్షులు శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన కేంద్ర మాజీ మంత్రి కృపారాణి

కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి, ఆమె భర్త రామ్మోహనరావు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అమగంపల్లె వద్ద బస్సు యాత్ర సందర్భంగా వారికి పార్టీ కండువా వేసి షర్మిల పార్టీలోకి ఆహ్వానించారు. కిల్లి కృపారాణి ఇటీవల వైసిపికి రాజీనామా చేసిన విషయం విదితమే.

ఆర్టీసి బస్సులలో 50 వేలు మించి నగదు తీసుకు వెళ్ళవద్దు

ఎంపిడిఓ కృష్ణ మోహన్

అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :

అల్లవరం లో శుక్రవారం ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ నేతృత్వం లో ఎం సి సి టీమ్ వాహనాలు నిలుపు చేసి నగదు, మద్యం వంటివి తీసుకు వెళ్తున్నారా అని తనిఖీలు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ మాట్లాడుతూ ఆర్టీసి బస్సులు లో కూడా తగిన పత్రాలు లేకుండా 50 వేలు మించి నగదు, మద్యం వంటివి ప్రయాణీకులు వద్ద ఉంటే స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని అవగాహన కల్పించారు.అదేవిధంగా ప్రభుత్వ మద్యం ఔట్ లెట్స్ వారు నగదు బ్యాంక్ లో జమ నిమిత్తం తీసుకు వెళ్ళే సమయంలో ఎన్నికల అధికారి అనుమతి పత్రం ఉండాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్, హెడ్ కానిస్టేబుల్ శేఖర్ బాబు పాల్గొన్నారు.

పెన్షన్ల కోసం అవ్వాతాతలు ఇంకా పడిగాపులు

- మీడియా సమావేశంలో టీడీపీ,జనసేన,బీజేపీ నాయకులు

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక :

ప్రతి నెలా 1వ తేదీనే పెన్షన్లు తీసుకునే అవ్వాతాతలు ఇంకా పడిగాపులు కాస్తున్నారని తెలుగుదేశం పార్టీ నగర కమిటీ అధ్యక్షులు బుడ్డిగ రాధా ఆవేదన వ్యక్తం చేశారు. ది రాజమండ్రి ప్రెస్ క్లబ్‌లో జనసేన,బీజేపీ నాయకులతో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాధా మాట్లాడారు. అవ్వాతాతలకు మనుమడిని.. పెద్ద కొడుకుని అంటూనే వారిని రోడ్డుపై నడిపిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ప్రతి నెలా 1వ తేదీనే పెన్షన్లు అందించే వీరుడు జగన్ ఈ నెల ఎందుకు ఆలస్యం చేశాడని ప్రశ్నించారు. తన పన్నెపోయిందని ముందే తెలుసుకున్న జగన్ తన సొంత కాంట్రాక్టర్లకు పెన్షన్ల సొమ్మును బిల్లులుగా కాంట్రాక్టర్లకు చెల్లించేశాడని ఆరోపించారు. పెన్షన్లకు సంబంధించిచాలా మంది ఖాతాల్లో ఇంకా డబ్బులే పడలేదన్నారు. వచ్చే నెల అయిన సక్రమంగా 1వ తేదీనే పెన్షన్లు పంపిణీకి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జనసేన పార్టీ నగర ఉపాధ్యక్షులు సబ్బా రాజేష్‌కన్నా, బీజేపీ నాయకులు కందికొండ రమేష్‌లు మాట్లాడుతూ వాలంటీర్ వ్యవస్థకు తాము వ్యతిరేకం కాదని, అయితే వాలంటీర్లు లేకపోతే వ్యవస్థలు పని చేయవన్నట్టు చెప్పడం సరికాదన్నారు. వాలంటీర్లు లేకపోతే పెన్షన్లు ఇవ్వరా అని ప్రశ్నించారు. దీని బట్టి చూస్తే ఎన్నికల కోసం 2.60 లక్షల మంది సైన్యాన్ని జగన్ ఏర్పాటు చేసుకున్నట్టు ఉందన్నారు. మీడియా సమావేశంలో మాజీ కార్పొరేటర్ తంగెళ్ళ బాబీ, బీజేపీ నగర ప్రధాన కార్యదర్శి బూర రామచంద్రరావు, జనసేన పార్టీ నగర కార్యదర్శి ముమ్మిడి నాగరాజు పాల్గొన్నారు.

"ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు"

కరప, విశ్వం వాయిస్ న్యూస్: మండల కేంద్రమైన కరపలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిడిపి ఎస్సీ సెల్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చాట్ల ఇమ్మానుయేలు మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడు జగ్జీవన్ రామ్ అన్నారు. భారత ప్రజలకు లభించిన అమూల్యరత్నం అని కొనియాడారు. అంబేద్కర్ సాధించి పెట్టిన రిజర్వేషన్లను అమలుపరచిన ఘనత ఈయనకే దక్కుతుందన్నారు. కార్మిక శాఖ మంత్రిగా, నెహ్రూ మంత్రివర్గంలో పనిచేశారన్నారు. జగ్జీవన్ రామ్ ఆశయాలను, సేవలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి దళితుడు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రజలందరూ రాజకీయంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ ఉందూర్తి ప్రకాశరావు, టిడిపి ఎస్సీ సెల్ మండల కన్వీనర్ సవరపు సత్తిబాబు ఎమ్మార్పీఎస్ నాయకులు దార్ల శ్రీను, రాయి చిన్నా, తాతపూడి శ్రీను, ఉత్తలగుప్త దేవానందం, నేదునూరి చినబాబు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిని గెలిపించండి

ఎన్నికల ప్రచారం లో అయితాబత్తుల ఆనందరావు

అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్:

అమలాపురం నియోజకవర్గం అల్లవరం మండలఅధ్యక్షులు దెందుకూరి సత్యనారాయణ రాజు ఆధ్వర్యంలో బెండమురళ్లక గ్రామకమిటీ అధ్యక్షులు యాళ్ల కాసుబాబు అధ్యక్షత అమలాపురం మాజీ శాసన సభ్యులు మరియు నియోజకవర్గం ఇంచార్జ్ అమలాపురం నియోజకవర్గం తెలుగు దేశం జనసేన బి.జె. పి ఉమ్మడి అభ్యర్థి అయితా బత్తుల ఆనందరావు శుక్రవారం ఇంటి ఇంటి కి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తెలుగు దేశం పార్టీ జనసేన బి. జె. పి ఉమ్మడి అభ్యర్థులను గెలిపించండి చంద్రబాబు ని ముఖ్య మంత్రి చేయాలి అని అలాగే రెండు ఓట్లు సైకిల్ గుర్తు కి ఓటు వేయాలి అని ఓటర్స్ ని అభ్యర్థించారు... ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడ స్వామి నాయుడు రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి కర్రి రామ స్వామి తెలుగు యువత నాయకులు రాష్ట్రతెలుగు యువత నాయకులు చెరుకూరి సాయిరాం పెచ్చేట్టి విజయలక్ష్మి గోసంగి అరిగెల నానాజీ మల్లు ల పోలయ్య నడిం పల్లి సుబ్రహ్మణ్యం రాజు కొల్లు విష్ణు మూర్తి బొర్రా ఈశ్వరావు సాధనాల రమేష్ సాధనాల నాగ నాగబాబు జనసేన నాయకులు గుర్రం కృష్ణ నల్లా శ్రీధర్ లింగోలు పండు ఇసుక పట్ల రఘు బాబు పిండి రాజా.ఆకుల బుజ్జి చిక్కాల సతీష్ మోకా బాలయోగి కొప్పుల నాగ మానస గండి స్వామి గుర్రం రాజీవ్ పదాల నానాజీ ఈలి వెంకన్న కంకి పాటి చిన్న వీరబాబు అయితా బత్తుల ఉమా మహేశ్వరరావు శిరంగు కుమార్ బీజేపీ లింగం చిన్ని ..పోలి శెట్టి భాస్కరావు.. కోప్పుల సత్తిబాబు షేక్ హుస్సేన్ నల్లా స్వామి చిక్కాల గణేష్ దున్నాలదుర్గ ఆకేటి పెద్ద గోలకోటి చిన్నా బండి గుప్తాపు సత్తిబాబు వేగి రాజు వెంకటర్రాజు కడలి వెంకటేశ్వర రావు(కె. వి) డాట్ల గోపిరాజు పోతుల నాగ రాజు... గంధం శ్రీను కాంద్రేకులవీర వెంకటసత్యనారాయణ పరసా కిరణ్ నల్లా నాగరాజు కలిగితి సత్యనారాయణ కాకిలేటి సూరిబాబు దాట్ల గోపి రాజు పచ్చి మాల ఏడుకొండలు కొప్పాడి నాగబాబు కడ లి ..విజయ్ కడలి దేవి ప్రసాద్ ముసునూరి ఏడు కొండలు ముసునూరి తాత రావు బొర్రా రాజేష్ వు ల్లింగి శ్రీను దోమ్మేటి రామకృష్ణ పోతుల అప్పారావు కైలా వెంకటరావు కైరం రాజు ఆవు పాటి గోపాల్ అయితా బత్తుల అజయ్ జంగా అబ్బయి వెంకన్న రాయపు రెడ్డి సూరిబాబు

పోతుల బుజ్జి.గుమ్మళ్ళ చిన్నా మట్టా మోహన్ గోసంగి ఆనందరావు మంతెన సురేష్ రాజు కడలి శ్రీను కొల్లి విష్ణుమూర్తి గెద్దాడ శ్రీను పచ్చి మాల ఏడు కొండలు ముత్యాల బాబీ అల్లూరి గోపాల కృష్ణ రాజు వేగి రాజు శ్రీను రాజు పోతుల అప్పారావు ముత్తా బత్తుల రాంబాబు. ఎంపీటీసీ మొయిల గణపతి. ఉంధిర్తి గంగాధర్ కొడమంచిలి రామ కృష్ణ చింతా శ్రీను యిస కొను సాంబ తోట నరసింహరావు అయితా బత్తుల శ్రీను ముత్తా బత్తుల రమణ..యాళ్ల ఈశ్వరా రావు గుర్రం నాగేశ్వరావు కోపనాతి తాతా జీ కొల్లు సూర్యనారాయణ వర్ధనపు లక్ష్మన్నా రావు తాల్లూరి వెంకటరావు కోపనాతి తాత రావు దాసం గోపి పొన్నమండ శ్రీరామ మూర్తి ఆది మూలపు పండు బడుగు రాంబాబు నాగరాజురాయుడు రాంబాబు నార్గవశ్రీను కోసూరి రాము బళ్ళ సత్యనారాయణ కడలి దేవి ప్రసాద్ వడ్డీ రాంబాబు గూడూరి పెదబాబు పరసా కిరణ్ కడలి కైరం రాము కడలి సత్యనారాయణ రాయపు రెడ్డి సూరిబాబు నల్లా సుబ్బారావు గుమ్మళ్ళ చిన్నా గంధం శ్రీను పోతుల బుజ్జి పెమ్మి రెడ్డి సురేష్ అయితా బత్తుల అజయ్ నంద్యాల ప్రకాష్.వడ్డీ రాంబాబు మరియు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాలుగోన్నారు.

దేశప్రగతిలో జగ్జీవన్ రామ్ పాత్ర మరువలేనిది

- అణగారిన వర్గాలకు అందించిన చేయూత చిరస్మరణీయం...

- బాబూజీని ఆదర్శంగా తీసుకోవాలని ఈతకోటి భాపన సుధారాణి, సురేష్ కుమార్ పిలుపు

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:

స్థానిక 14వ వార్డ్ వైసిపీ ఇంఛార్జి, ఆర్యాపురం మాజీ బ్యాంక్ డైరెక్టర్ పెంకె సురేష్ కుమార్ వార్డు కార్యాలయంలో మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఈతకోటి భాపన సుధారాణి,సురేష్ కుమార్ పాల్గొని,బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సుధారాణి మాట్లాడుతూ బీహార్‌లోని అర్రా సమీపంలోని చంద్వాలో 1908, ఏప్రిల్ 5న సోభీ రామ్,వాసంతి దేవి దంపతులకు జన్మించిన జగజీవన్ రామ్ అంటరానితనం ఎలా ఉంటుందో చిన్నతనంలోనే చవిచూసి, దాన్ని రూపుమాపడానికి కృషిచేశారని పేర్కొన్నారు.చిన్నవయస్సులోనే తండ్రిని పోగొట్టుకోవడంతో చదువుకుంటే ఏదైనా సాధించవచ్చని భావించి,ఎన్నో ఒడిదుకులు ఎదుర్కొంటూ కష్టపడి చదువుకుని బి.ఎస్.సి.డిగ్రీ సాధించారని అన్నారు. అంటరానితనం నిర్మూలన ఉద్యమం తో పాటు ఎన్నో ఉద్యమాల్లో పాల్గొనిఅణగారిన వర్గాలను చదువుపైపు మళ్లించారని అన్నారు. 1940 ప్రారంభంలో సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాలలో చురుకుగా పాల్గొని 14మాసాలు జైలు శిక్ష అనుభవించిన స్వాతంత్ర్య సమరవీరుడని పేర్కొన్నారు.అతి పిన్న వయసులో కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టి,చనిపోయే వరకు దాదాపు 52 ఏళ్లపాటు కార్మిక, వ్యవసాయ,రక్షణ వంటి వివిధ మంత్రి పదవులు సమర్థవంతంగా నిర్వహించిన బాబూ జగజ్జివన్ రామ్ కార్మిక చట్టాలు, కనీస వేతన చట్టం, బీమా చట్టం తీసుకొచ్చి,పిఎఫ్ వంటి ఎన్నో హక్కులను కల్పించారని సుధారాణి పేర్కొన్నారు.రక్షణ మంత్రిగా పాకిస్తాన్ తో యుద్ధం వచ్చినపుడు బంగ్లాదేశ్ స్వాతంత్ర్యం పొందడానికి దోహదపడ్డారని పేర్కొన్నారు.1977లో

ఇందిరాగాంధీ క్యాబినెట్‌కు రాజీనామా చేసి, 27మందిని ఎన్నికల్లో గెలిపించి, జనతా ప్రభుత్వంలో ఉప ప్రధాన మంత్రిగా బాధ్యతలు నిర్వహించారని అన్నారు. ఉన్నత నాయకునిగా ఎదుగుతూనే తన జాతిని మేల్కొలిపి దళిత హక్కుల పరిరక్షకునిగా ఘనకీర్తి సాధించారని కొనియాడారు. జగజీవన్ రామ్ వంటి మహనీయుడిని ఆదర్శంగా తీసుకుని అందరూ ఉన్నత స్థాయికి చేరాలని, మన జాతికి గౌరవం తేవాలని సుధారాణి పిలుపు నిచ్చారు. అనంతరం కార్యకర్తలకు స్వీట్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో జోన్నాడ విల్సన్, పలివెల ప్రకాష్,మోర్స శివకృష్ణ,నగిరి చిన్ని, కాంద్రకోట దుర్గా ప్రసాద్, సొవ్వేటి సింహాచలం,తోట బుజ్జి,బోను నాగరాజు,చంద్రమోహన్,బోగారపు మహేష్, కర్రి శ్రీనివాసరావు,చల్లా గణేష్ తదితరులు పాల్గొన్నారు

పేపరు మిల్లు కార్మికులకు అండగా రాష్ట్ర వ్యాపిత ఉద్యమం

- యాజమాన్యం తీరు అప్రజాస్వామికం

- సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వర రావు

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:

ఎపి పేపర్ మిల్లు యాజమాన్యల నిరంకుశ విధానరాలను విడనాడి తక్షణమే కార్మికుల న్యాయమైన డిమాండ్ పై సానుకూలంగా స్పందించాలని లేనిపక్షంలో రాష్ట్ర వ్యాపితంగా కార్మికుల మద్దతు కూడగట్టి విశాల ఉద్యమం చేపడతామని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వర రావు తెలిపారు. ఒకటి లేదా రెండు రోజులలో భారీ సమీకరణ చేపట్టి రాజమండ్రిలో ఆందోళన చెపట్టనున్నామని యాజమాన్యాన్ని హెచ్చరించారు.కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ది రాజమండ్రి ప్రెస్ క్లబ్ నందు పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం ఏపీ పేపర్ మిల్ వద్ద కార్మిక సంఘాలతో మాట్లాడారు.విలేకరుల సమావేశం ఈ సందర్భంగా వి.ఉమామహేశ్వరరావు కార్మికులు 72 గంటలుగా నిరవధిక సమ్మే చేస్తున్నప్పటికి అధికారులు కనీసం పట్టించుకొకపోవటం దురదష్టకరమని అన్నారు. కార్మికులకు వేతన ఒప్పందం చేయకుండా కోర్టులను సైతం అడ్డు పెట్టుకుని విధానం సరైంది కాదని ఇటువంటి దుర్మార్గపు విధానం ఎల్లకాలం సాగదని మండిపడ్డారు. కార్మికులు శాంతియుతంగా నిరసన తెలుపుతున్నారని బాధ్యతాయుతం గా స్పందించాల్సిన యాజమాన్యం పూర్తి భిన్నంగా వేతనం పెంచాల్సిన అవసరం లేదనడం సిగ్గుచేటన్నారు. ఎపి పేపర్ మిల్లు యాజమాన్యం చివరి వేతన ఒప్పందం 2017 తో ముగిసిందని తెలిపారు. గడిచిన ఏడేళ్లలో నిత్యావసం నరుకుల ధరలు 300 నుంచి 400 శాతం పెరిగాయని అన్నారు. ఏడాదికి రూ.200 కోట్లు నికర లాభాలు వస్తున్నట్లు యాజమాణు గణాంకాలే చెబుతు న్నాయని తెలిపారు. పేపరు మిల్లు ఏమైనా నష్టాల్లో ఉందా..? అని ప్రశ్నించారు. యాజమాన్ని నిర్లక్ష్య వైఖరిని ఎండగట్టేందుకు మిల్లులోని 11గుర్తింపు

కార్మిక సంఘాలు ఏకతాటిపైకి వచ్చాయని, తక్షణమే 2 యాజమాన్యం సానుకూలంగా స్పందించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా కార్మికుల మద్దతు కూడగట్టి మహాధ్యమం చెపడతామని అన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు టి.అరుణ్ మాట్లాడుతూ మిల్లులోని కార్మిక సంఘాలు వేతన ఒప్పందం కోసం గత 6 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నారని అన్నారు. కార్మకుల న్యాయమైన కోర్కెలను శాంతియుతంగా పరిష్కరించాల్సిన యాజమాన్యం కార్మిక సంఘాల గుర్తింపులనే రద్దు చేయాలనే కుట్ర చేసిందని గుర్తు చేశారు. ఫిబ్రవరి 26న సమ్మె నోటీసు ఇచ్చాయని తెలిపారు. కార్మికులు న్యాయ బద్ధమైన 23 డిమాండ్లను యాజమాన్యం ముందు ఉంచిందని అన్నారు. 10 రోజుల తర్వాత చర్చలకు పిలిచిన యాజమాన్యం కార్మికుల డిమాండ్లపై కనీసంగా స్పందించలే దని అన్నారు. దీంతో ఈ నెల 2వ తేదీ నుంచి కార్మికులు చట్టబద్ధంగా సమ్మెకిని వెళ్లారు. ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు టి.మధు మాట్లాడుతూ తేదేపా వైసిపి అభ్యర్థులు తమ వైఖరి చెప్పాలి అని డిమాండ్ చేశారు. యాజమాన్యం తక్షణమే స్పందించి కార్మికుల ప్రతి డిమాండ్ నెరవేర్చాలన్నారు. లేని పక్షంలో కార్మికుల కుటుంబాలతో అన్ని కార్మిక సంఘాల మద్దతు తీసుకుని నగరలో భారీ ర్యాలీ చేపడతామని హెచ్చరించారు. ఐఎన్ టి. యూ సి కార్యదర్శి జోజి మాట్లాడుతూ పేపరుమిల్లు యాజమాన్యం దిగొచ్చే వరకూ పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఐఎన్టిటియుసి నాయకులు మాధవ్ మాట్లాడుతూ కార్మికులు చేపట్టిన సమ్మెకు ఐఎన్టియుసి సంపూర్ణ మద్దతు తెలుపుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి బి.రాజులోవ, ఎస్.ఎస్.మూర్తి, జిల్లా నాయకులు బి.పవన్, కె.రాంబాబు తదితరులు నాయకులు తదితర పాల్గొన్నారు.

నిరాడరంభంగా డాక్టర్ బాబు జగజీవన్ రామ్ జయంతి కార్యక్రమం

అంబాజీపేట (విశ్వం వాయిస్ న్యూస్)

భారత దేశ మాజీ ఉప ప్రధాని , సంఘసంస్కర్త డాక్టర్ బాబు జగజీవన్ రామ్ 116వ జయంతి వేడుకలు శుక్రవారం మండలంలో ఎన్నికల కోడ్ దృశ్య నిరాడరంభంగా నిర్వహించారు. స్థానిక అంబాజీపేట బస్టాండ్ ఎదురుగా జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పెదపూడి గ్రామంలో స్వతంత్రసమర యోధుడు , సమ సమాజ స్థాపనకై కృషిచేసిన కృషి వలుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా బాబూ జగజీవన్ రామ్ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. తొండవరం గ్రామంలో , కముజువారిపేటలో, హడ్ కో కాలనీలో బాబు జగజీవన్ రామ్ గారి 116వ జయంతి అత్యంత నిరాడరంభంగా నిర్వహించారు. ఈకార్యక్రమాలలో పెదపూడి శ్రీనివాస్ రావు , ఉందుర్తి నాగబాబు , నాగాబత్తుల సుబ్బారావు, ముత్తాబత్తుల, ప్రశాంత్, మట్టా వెంకటేశ్వరరావు, కత్తుల బాబులు,నవుంద్రు రమణ, ఈతకోట,సురేష్, మంద నారాయుడు, కుసుమే శ్రీను, కముజు సురేంద్ర, చుట్టూరి సత్యనారాయణ, మంద రాజేష్. నేదునూరి పెద్దిరాజు. ఉందుర్తి పరంజ్యోతి. గొల్లకోటి నరేష్. చిక్కం పల్లంరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కార్యాలయం వద్ద బాబు జగజీవన్ రామ్ జయంతి

అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :

అల్లవరం మండలం గోడి గ్రామంలో ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయెల్ కార్యాలయము నందు డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా అయన చిత్రపటానికి పూల మాలలు అలంకరించి నివాళు లర్పించి స్వీట్స్ పంచిన ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్. ఈ కార్యక్రమంలో అమలాపురం పట్టణ మాజీ కౌన్సిలర్ బండారు సత్యనారాయణ గారు బొమ్మి ప్రసాద్ ముమ్మిడివరపు రాజు బొమ్మి నాగేంద్రబాబు బొమ్మి మహేష్ వీరేష్ నవుంద్రు రమేష్ తదితరులు.

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలి

- జగ్గజీవన్ రామ్ సంస్కరణలు సాధనకు కృషి చేయాలి

- ఘనంగా మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్గజీవన్ రామ్ 116 జయంతి

రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక :

మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ సత్యవేణి అన్నారు.శుక్రవారం మాజీ ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ 116వ జయంతి సందర్భంగా చర్చిపేటలోని దండోరా నాయకులు దొండపాటి కృష్ణాఫర్, వెంట్రపాటి వీర్రాజు,దొండపాటి సుధాకర్, దళిత సంఘాల నాయకులు ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రిజర్వేషన్లు సక్రమంగా అమలు చేసింది మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజీవన్ రావ్ మాత్రమే అన్నారు ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు ఆకుమర్తి చిన్న, బేతాళ వెంకటేశ్వరరావు, తాళ్లూరి బాబు రాజేంద్రప్రసాద్, కోరుకొండ చిరంజీవి, మర్రి బాబ్జి,ఎల్ వి ప్రసాద్, గడ్డం వెంకటరమణ, వెంద్రపాటి సురేష్,ఆముదల ఆశీర్వాదం,ఈపి కిషోర్,దొండపాటి నాగరాజు,వెల్ల అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జగజీవన్ రామ్ జయంతి

విశ్వం వాయిస్ న్యూస్ : రామచంద్రపురం పట్టణంలో భారతదేశ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజీవన్ రావ్ 116వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. వికలాంగులకు హక్కుల వేదిక ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో జగ్జీవన్ రావు విగ్రహానికి పూలమాల వేసి జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో వికలాంగు నాయకులు పువ్వలప్రసాదు బుంగసత్తిబాబు కురుకూరి హరిబాబు వికలాంగ మహిళ నాయకులు శాంతి ఎంఆర్పిఎస్ లీడర్ పెనుమాల వినయ్ కుమార్ రమణ తదితరులు పాల్గొన్నారు.

విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

శనివారం 06
ఏప్రిల్ 2024
04
www.viswam voice.com

మహాత్ముల ఆశయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉంది

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విద్యకు, స్త్రీ విద్యకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వడం జరిగింది. బాబు జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి

జిల్లా కలెక్టర్ డా. కె.మాధవీలత

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని, అటువంటి మహనీయుల ఆశయాలను భావితరాలకు అందించడమే నిజమైన నివాళి అని జిల్లా కలెక్టర్ డా. కే. మాధవీలత పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయ సమావేశ మందిరంలో డిఆర్ఓ జి. నర్సింహులు,సాంఘిక సంక్షేమ మరియు సాధికారత అధికారులతో , విద్యార్థినులతో కలసి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతి మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నా నన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. కే . మాధవీలత మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు సమానత్వంతో ఉండాలనే లక్ష్యంతో బడుగు బలహీన వర్గాలతో పాటు స్త్రీలకు కూడా విద్య విషయంలో అత్యంత ప్రాధాన్యతను ఇవ్వడం జరిగిందన్నారు. ప్రజలు తమ పిల్లలను ఉన్నత విద్యను చదివించాలని, అప్పుడే అటువంటి మహాత్ముల ఆశయానికి సార్థకత చేకూరుతుందని, ప్రభుత్వ అధికారిగా ఆమేరకు జిల్లా ప్రజలకు, తల్లితండ్రులకు విజ్ఞప్తి చేస్తున్నా అని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమ అభివృద్ధికి కృషి చేసిన గొప్ప నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అన్నారు.సుమారు 30 సంవత్సరాలు కేంద్ర మంత్రి గాను , ఉపప్రధాని మంత్రిగా పని చేయడం గొప్ప విషయ మన్నారు. కేంద్రం మంత్రి గా పని చేసిన సమయం లో అట్టడుగు బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన గొప్ప నాయుడుని వారిని స్ఫూర్తిగా తీసుకొని మనం భావితరాలకు మార్గదర్శకులుగా ఉండాలన్నారు. బాబు జగ్జీవన్ రామ్ ని స్ఫూర్తి గా తీసుకొని ప్రతి కుటుంబంలోని పిల్లలను బాగా చదివించుకోవల న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జీ. నరసింహులు, సాంఘిక సంక్షేమ సాధికారత అధికారి పి.సందీప్, సాంఘిక సంక్షేమ వసతి గృహం విద్యార్థినిలు, ఇతర అధికారులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాబూ జగ్జీవన్ రామ్‌కు భారతరత్న ప్రకటించాలి

ఆయన ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి

జగ్జీవన్ రామ్ 116వ జయంతి సభలో ఘన నివాళులర్పించిన ఎంపీ భరత్

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించాలని రాజమండ్రి ఎంపీ, సిటీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మార్గాని భరత్ రామ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు తమ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ద్వారా కోరనున్నట్టు తెలిపారు. శుక్రవారం నగరంలోని 30వ వార్డు చర్చ్ గేట్ వద్ద ఆ వార్డు ఇన్చార్జి కాటం రజనీకాంత్,ప్రియాంక దంపతుల ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ భరత్ ముఖ్య అతిథిగా విచ్చేసి జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలదండ వేసి ఘన నివాళులర్పించి ప్రసంగించారు. బాబూ జగ్జీవన్ రామ్ దేశ స్వాతంత్ర్యం కోసం చేసిన కృషిని, త్యాగాలను దేశ ప్రజలు ఎప్పుడూ మర్చిపోకూడదు అన్నారు. ఆయన ఏ పదవి చేపట్టినా ఆ పదవికి వన్నె తెచ్చారన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, సంఘ సంస్కర్తగా, రాజకీయ నేతగా బాబూ జగ్జీవన్ రామ్ కృషి చరిత్ర ఎన్నడూ మరిచిపోదన్నారు. 1946లో కేంద్ర తొలి కాబినెట్ లో అతి పిన్న వయసులోనే కార్మిక మంత్రి పదవి చేపట్టారన్నారు. భారత రాజ్యాంగ సభలో సభ్యునిగా, మూడు దశాబ్దాల పాటు వివిధ శాఖలలో కేంద్ర మంత్రిగా పనిచేసి తనదైన ముద్రను బాబూ జగ్జీవన్ రామ్ ప్రజల గుండెల్లో వేసుకున్నారని తెలిపారు. భారతదేశంలో హరిత విప్లవం, భారతీయ వ్యవసాయాన్ని ఆధునీకరించేందుకు విశేష కృషి చేశారన్నారు. దేశంలో 1977-79 లో ఉప ప్రధానిగా పనిచేసి ఎంతో కీర్తిప్రతిష్టలు పొందిన బాబూ జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేయడమే ఆయనకు మనమిచ్చే ఘన నివాళులని ఎంపీ భరత్ అన్నారు. ఈ కార్యక్రమంలో రుడా చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు, రాజమండ్రి లోక్‌సభ వైసీపీ అభ్యర్థి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, నక్కా శ్రీనగేష్ తదితరులు ఉన్నారు.

అణగారిన వర్గాల అభ్యున్నతికి పోరాడిన యోధుడు బాబూ జగ్జీవన్ రామ్

జిల్లా పోలీసు కార్యాలయంలో డా.బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతి వేడుకలు

నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ పి. జగదీష్

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:

శుక్రవారం ఉదయం స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని, స్వర్గీయ డా.బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతి పురస్కరించుకుని జిల్లా పోలీసు కార్యాలయంలో బాబు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా జిల్లా ఎస్పీ నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా బాబూజీ గురించి ఎస్పీ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు, సమసమాజ స్థాపనకు కృషిచేసిన, సామాజిక సమానత్వ పోరాట యోధుడు, మొదటి దళిత ఉప ప్రధాని, భారతదేశ హరిత విప్లవ నాయకుడు, అణగారిన వర్గాల అభ్యున్నతికి పోరాడిన యోధుడు బాబూ జగ్జీవన్ రామ్ అని అన్నారు. ఆయన నడిచిన బాట,ఆయన అనుసరించిన ఆదర్శాలు, చూపిన సంస్కరణ మార్గాలనూ గుర్తుచేసుకుంటూ ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (లా అండ్ ఆర్డర్) పి. అనిల్ కుమార్, అడిషనల్ ఎస్పీ(ఎడ్మిన్) ఎస్ ఆర్ రాజశేఖర్ రాజు, అడిషనల్ ఎస్పీ (క్రైమ్స్) టీ. సర్కార్, అడిషనల్ ఎస్పీ(ఏ ఆర్)ఎల్. చెంచి రెడ్డి , డి.ఎస్.పి (ఎస్ బి)డి. ప్రభాకర్ , ఇన్స్పెక్టర్ (ఎస్ బి) సూరి అప్పారావు మరియు మినిస్టీరియల్ స్టాఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

వెంకన్న ఆశీసులు అందరిపై ఉండాలి

మంత్రి వేణు గోపాల కృష్ణ, గొందేది శ్రీనివాసులు రెడ్డి

రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:

ఆ ఏడుకొండల వెంకన్న ఆశీసులు జనులందరిపై ఉండాలని మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ వేడుకున్నారు. రాజమండ్రి రూరల్ మండలం బొమ్మూరు గ్రామం వెంకటేశ్వర నగర్‌లో వేంచేసియున్న న్యాయవాది, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు గొందేశి శ్రీనివాసులు రెడ్డి నిర్మించిన వెంకటేశ్వర స్వామి వారి ఆలయం వార్షికోత్సవ వేడుకలకు మంత్రి వేణు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలంతా సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలని స్వామి వారిని వేడుకున్నారు. న్యాయవాది గొందేశి శ్రీనివాసులు రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన వెంట ఉన్నారు.

ఆశపు రామలింగేశ్వరరావు కన్నుమూత



రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి, ఏపీ పాఠశాల విద్యా నియంత్రణ మరియు పర్యవేక్షణ కమిషన్ చైర్మన్ ఆశపు రామలింగేశ్వరరావు శు క్రవారం ఉదయం 10 గంటలకు జర్మనీలోని ఆయన కుమార్తె ఇంటి వద్ద గుండెపోటుతో మరణించారని తెలియజేయుటకు చింతిస్తున్నాం. రామలింగేశ్వరరావుకు జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం, స్వాతంత్ర్య సమరయోధుడు పడాల రామారావుతో విడదీయరాని సంబంధాలు ఉన్నాయని జాతీయ అల్లూరి సీతారామరాజు సంఘం ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం గోదావరి గట్టున ఏర్పాటుచేసిన అల్లూరి సీతారామరాజు నిలువెత్తు కాంస్య విగ్రహాన్ని ఆయన ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తిగా ఉండగా ఆవిష్కరించడం జరిగింది. అలాగే జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. గత సంవత్సరం రాజమహేంద్రవరంలో జాంపేట శ్రీఉమా రామలింగేశ్వరస్వామి కళ్యాణమండపంలో జరిగిన పడాల రామారావు శతజయంతోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సంవత్సరం జనవరి 6వ తేదీన రాజమహేంద్రవరంలో కేంద్ర సాహిత్య అకాడమీ (న్యూఢిల్లీ), ఆంధ్రప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం (అరసం) ఆధ్వర్యంలో జరిగిన పడాల రామారావు శతజయంతోత్సవాల సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆయన ఆకస్మికంగా మరణించడంపట్ల జాతీయ అల్లూరి సీతారామరాజు సంఘం, తూర్పుగోదావరి జిల్లా అభ్యుదయ రచయితల సంఘం తరఫున సంఘం అధ్యక్షులు పడాల వీరభద్రరావు అశ్రు నివాళులు అర్పించారు.

హెడ్డింగ్స్ ఇలా ఉండాలి పైన చిన్నగా

కూటమి అధికారంతోనే రాష్ట్రాభివృద్ధి... సంక్షేమం - ఎన్నికల ప్రచారంలో ఆదిరెడ్డి

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:

టీడీపీ - బీజేపీ - జనసేన పార్టీల కూటమి అధికారంలోకి వస్తేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గ టీడీపీ - బీజేపీ - జనసేన పార్టీల కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 3వ డివిజన్‌లో శుక్రవారం బీసీ సాధికార సమితి శెట్టిబలిజ విభాగం రాష్ట్ర కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు, టీడీపీ నాయకులు జక్కంపూడి అర్జున్ సంయుక్త ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచార కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తాడేపల్లి గూడెం పరిశీలకులు నక్కా చిట్టిబాబు తదితరులతో కలిసి ఆదిరెడ్డి శ్రీనివాస్ డివిజన్‌లోని ఇంటింటికీ వెళ్లి కూటమి మ్యానిఫెస్టో పట్ల ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు అధికారంలో ఉండగా జగన్ ప్రభుత్వం అవలంభించిన ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. అనంతరం వారు అవినీతి ప్రభుత్వాన్ని పెకిలించి మన భవిష్యత్తును అందంగా తీర్చు దిద్దుకోవాల్సింది మనమేనని అన్నారు. వైసీపీ ప్రభుత్వ అవినీతి వల్లే ఏపీ అభివృద్ధి చెందలేదన్నారు. గత ఐదేళ్లలో ఏపీ అభివృద్ధి కుంటుపడిరదన్నారు. జగన్ ప్రభుత్వానికి చరమగీతం పాడాలన్న సంకల్పాలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న తన అభ్యర్థిత్వాన్ని బలపరిస్తే రాజమహేంద్రవరం సిటీ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు. తమ కూటమి అధికారంలోకి వస్తే గోదావరి వెంటబడి టూరిజం అభివృద్ధి చేయడం, శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ %--% బీజేపీ %--% జనసేన కూటమి అభ్యర్థులకు ఓట్లు వేసి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో స్థానిక టీడీపీ నాయకులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

సమతావాది బాబూ జగ్జీవన్ రామ్

- జయంతి కార్యక్రమంలో మంత్రి చెల్లుబోయిన

రాజమహేంద్రవరం (బొమ్మూరు), విశ్వం వాయిస్ దినపత్రిక:

భారత రాజ్యాంగంలో పొందుపరిచిన సమానత్వం, అంటరానితనం నిషేధం, జమీందారీ వ్యవస్థ రద్దు వంటి మౌలిక విషయాలను స్వాతంత్ర్యానికి ముందే ప్రజలకు పరిచయం చేసిన సమతావాది బాబూ జగ్జీవన్ రామ్ అని మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజమహేంద్రవరం రూరల్ అభ్యర్థి చెల్లుబోయిన వేణు గోపాలకృష్ణ కొనియాడారు. రాజమహేంద్రవరం రూరల్ మండలం బొమ్మూరు గ్రామంలోని క్యాంపు కార్యాలయంలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి మంత్రి వేణు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సామాజిక, రాజకీయ ఉద్యమాలను ఏక కాలంలో నడిపిన యోధుడు జగ్జీవన్ రామ్ అని అన్నారు. దళితుల అభ్యున్నతికై పని చేస్తూ వారిని సామాజికంగా బలవంతుల్ని కావించే సాంస్కృతిక ఉద్యమాలూ నిర్వహించారన్నారు. దేశ చరిత్రలో 'బాపూజీ'గా ప్రజలు పిలుచుకున్న నాయకులు ఇద్దరేనని, అందులో ఒకరు మహాత్మాగాంధీ కాగా, మరొకరు బాబూ జగ్జీవన్రామ్ అని అన్నారు. ఆయన సామాజిక న్యాయ సాధకుడిగా యోధునిలా పనిచేశారన్నారు. బిహార్ లెజిస్లేటివ్ కౌన్సిల్కి ఎంపికయింది మొదలు దాదాపు ఐదు దశాబ్దాలపాటు పార్లమెంటేరియన్గా కొనసాగారని కొనియాడారు. దేశ మొట్టమొదటి దళిత ఉప ప్రధానిగా, మంత్రిగా భారతదేశాభివృద్ధికి పలు విధాల తోడ్పాటు అందించారన్నారు. కేంద్ర కార్మికశాఖ మంత్రిగా కనీస వేతనాలు చట్టం, పారిశ్రామిక వివాదాల చట్టం, ఇండియన్ ట్రేడ్ యూనియన్ (సవరణ) చట్టం, బోనస్ చెల్లింపుల చట్టం వంటి వివిధ కార్మిక చట్టాలను తెచ్చారని, రైల్వేశాఖ మంత్రిగా



రైల్వేలను ఆధునికీకరించి రైల్వే ఛార్జీల భారం పేదవాళ్ళపై పడకుండా సంస్కరణలు చేపట్టారని, దేశ రక్షణశాఖ మంత్రిగా.. పాకిస్తాన్తో యుద్ధం సమయంలో సియాచిన్ పర్వత శ్రేణుల్లో సైనికులతో కలిసి తిరిగారని గుర్తు చేశారు. అజాతశత్రువుగా భారత రాజకీయ, సామాజిక రంగాల్లో వెలుగొందిన వ్యక్తి బాబూ జగ్జీవన్ రామ్ అని మంత్రి వేణు అన్నారు. ఈ కార్యక్రమంలో పసలపూడి శ్రీను, చింతపర్తి రాంబాబు, చిర్రా గణేష్, ఓదూరి రామకృష్ణ, బండి నాగేశ్వరరావు, బీదం రాజు, కొల్లి నాని, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

ఏ శుభ కార్యక్రమమునకైనా కొత్తపేట డి ఎస్ పి వారి వద్ద నుండి అనుమతులు తప్పనిసరి

కొత్తపేట ఏప్రియల్ 5. విశ్వం వాయిస్ న్యూస్.

సార్వత్రిక ఎన్నికలు సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్(మోడల్ ప్రవర్తనా నియమావళి)డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మొత్తం జిల్లా కలెక్టర్ వారి ఉత్తర్వులు ప్రకారం 144 సి ఆర్ పి సి సెక్షన్ మరియు కొత్తపేట సబ్ డివిజన్ పరిధిలో సెక్షన్ 30 పోలీస్ యాక్టు అమలులో ఉన్నందున కొత్తపేట సబ్ డివిజన్ పరిధిలోని 1) కొత్తపేట, 2) రావులపాలెం, 3) ఆలమూరు, 4) ఆత్రేయపురం 5) పి గన్నవరం, 6) అంబాజీపేట, 7) అయినవిల్లి, 8) నగరం, 9) రాజోలు, 10) సఖినేటిపల్లి మరియు 11) మలికిపురం పోలీస్ స్టేషన్ల పరిధిలో ఆయా రిటర్నింగ్ అధికారుల అనుమతులు లేకుండా రాజకీయ నాయకులు ఎటువంటి సభలు, సమావేశాలు,ఊరేగింపులు, ఎలక్షన్ క్యాంపెయిన్లు, టెంపరరీ పార్టీ ఆఫీసు ఓపెనింగ్లు చేపట్టరాదు అదే విధంగా ఎలక్షన్లకు సంబంధం లేని కుటుంసభ్యులు మరియు బందుమిత్రులతో కలసి నిర్వహించుకునే ఏ శుభ కార్యక్రమమునకైనా కొత్తపేట డి ఎస్ పి వారి వద్ద నుండి అనుమతులు తప్పనిసరి.

అదే విధంగా సదరు పై కార్యక్రమములలో దేనికి కూడా డి జె సౌండ్ సిస్టంలకు అనుమతిలేదు, వాటిని ఉపయోగించినా పోలీసు వారు స్వాధీనం చేసుకుని చట్టప్రకారం చర్యతీసుకోబడును.ఒక వేళ మీకు సౌండ్ సిస్టం అవసరం అయితే ఒక రోజుకు ఒక మైకుకు రు 100/-లు చలానా చెల్లించి కొత్తపేట సబ్ డివిజనల్ పోలీసు అధికారి వారి నుండి ముందస్తు అనుమతి పొందవలెను.అని కె వి రమణ సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసు అధికారి,కొత్తపేట వారు తెలియజేశారు.

జగన్ సీఎం అయితేనే మళ్ళీ సంక్షేమ పథకాలు గడప వద్దకు వస్తాయి....

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్
సామంతకుర్రు, ఎస్ పల్లెపాలెంలో ఎన్నికల ప్రచారం

అల్లవరం విశ్వం వాయిస్ న్యూస్ :

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లో మళ్ళీ జగన్ సీఎం అయితేనే సంక్షేమ పథకాలు అన్ని గడప వద్దకే వస్తాయని, కూటమి ప్రభుత్వం వస్తే పేద ప్రజలే నష్ట పోతారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి, అమలాపురం నియోజకవర్గ వైస్సార్సీపీ అసెంబ్లీ అభ్యర్థి పినిపే విశ్వరూప్ అన్నారు.అల్లవరం మండలం లొని సామంతకుర్రు, ఎస్ పల్లెపాలెం గ్రామాలలో శుక్రవారం మంత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మహిళలు ఆయనకు హారతులిస్తూ ఘన స్వాగతం పలికారు. అయన ప్రతి ఇంటికి వెళ్లి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చేసిన మంచిని, సంక్షేమ పథకాలు కోసం వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి, ప్రతి ఇంటికి మెరుగైన ప్రభుత్వ సేవలు అందాలన్నది జగన్ ఆశయం అని ఆ ఉదేశ్యం తోనే వాలంటీర్ వ్యవస్థ ను తీసుకొచ్చి గడప వద్దకే పథకాలు అన్ని అందించామని,ప్రతి నెల ఒకటో తారీకు న ఇంటికి వెళ్లి మరి పింఛను అందచేసేవారని అయితే ఇంటి వద్దకే పింఛను అందకుండా చేసిన పాపం చంద్రబాబు దే నని ఆయన అవ్వ తాతలకు వివరించారు. నానా కష్టాలు పడి వృద్దులు, వికలాంగులు సచివాలయానికి వెళ్లి పింఛను తీసుకోవలసిన పరిస్థితి తీసుకొచ్చారని మంత్రి ఆవేదన ప్రజలుకు తెలియపరిచారు. సీఎం జగన్ పరిపాలనను ఆదర్శం గా తీసుకుని పక్క రాష్ట్రాలు సైతం అందుబాటులోకి తీసుకురావాలని ఆలోచిస్తున్నాయని అన్నారు. మళ్ళీ సీఎం గా జగన్మోహన్రెడ్డి ఉంటేనే ఈ సంక్షేమ పాలన అందుతుందని ప్రజలు అందరూ గుర్తుపెట్టుకొని సీఎం గా జగన్ ను, ఎమ్మెల్యే గా నన్ను, ఎంపీ గా రాపాక వరప్రసాద్ ని అధిక మెజారిటీతో గెలిపించి మళ్ళీ సంక్షేమ తో కూడిన జగన్ సుపరిపాలన ను మళ్ళీ

చూడాలని మంత్రి విశ్వరూప్ కొరారు.ఎన్నికల ప్రచారం లో మంత్రి వెంట అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనడం తో విశ్వరూప్ గెలుపు సునయసనమే అని ప్రజలు విశ్వసిస్తున్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ ఇళ్ల శేషారావు, జడ్పీటీసీ కొనుకు గౌతమీ, కొనుకు బాపూజీ, ఎస్ పల్లిపాలెం, సామ%శీ%తకుర్రు, సర్పంచ్, ఎంపీటీసీ లు, వైస్ ఎంపీపీ వడ్డి గంగ, చెల్లిబోయిన శ్రీనివాస్, తిక్కా ప్రసాద్, సాధనల వెంకటరావు,ఉండ్రు బాబ్జి, వెంకటేష్, నాతి శ్రీను, పులుసుగంటి రాజేశ్వరి, రాకాపు విజయలక్ష్మి,విక్రమ్, శ్యామ్, నరేష్, దాకారపు చిరంజీవి, గౌతమ్, తిక్కిరెడ్డి శ్రీను,బొంతు ఏడుకొండలు, అప్పన్న, సామంతకుర్రు వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దుర్మార్గపు పాలనను రూపుమాపుదాం - బత్తుల

- గోనగూడెంలో తెదేపా జనసేన ఆత్మీయ కలయిక

కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్: రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి దుర్మార్గపు పాలన సాగిస్తున్నారని దీనిని రూపుమాపడానికి తెదేపా జనసేన భాజపా కూటమి ముందుకు సాగుతుందని దీనికి ప్రతి ఒక్కరు పూర్తి సహాయ సహకారాలు అందించాలని రాజానగరం నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి

బత్తుల బలరామకృష్ణ అన్నారు. శుక్రవారం తెదేపా నాయకులు రొంగల శ్రీనివాస ఆధ్వర్యంలో తెదేపా జనసేన ఆత్మీయ కలయిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బత్తుల మాట్లాడుతూ రాష్ట్రంలోనూ, మన నియోజకవర్గంలోనూ విచ్చలవిడిగా దోపిడీ జరుగుతుందని దీనిని అరికట్టి, యువత భవిష్యత్తుకి రాష్ట్ర అభివృద్ధికి తోడ్పడడానికి పార్టీలకు కులమతాలకు అతీతంగా ఉమ్మడి అభ్యర్థులకు ఓటేసి గెలిపించాలన్నారు. తనను గెలిపిస్తే నియోజకవర్గాన్ని పారిశ్రామికంగానూ వ్యవసాయ రంగంలోనూ అభివృద్ధికి గట్టిగా కృషి చేస్తానన్నారు. స్థానిక అభ్యర్థిని బలపరిస్తే నియోజవర్గ అభివృద్ధికి అంకితభావంతో పని చేస్తారన్నారు. రాజమహేంద్రవరం పార్లమెంటరీ అభ్యర్థిగా పురందేశ్వరిని స్థానిక శాసనసభ్యులుగా తనను గెలిపించాలన్నారు. అనంతరం పరిచయం చేసుకుంటూ గ్రామస్తులు బత్తుల బలరామకృష్ణుని పూలమాలు వేసి సాల్వో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు కుచ్చు చెల్లారావు, కొయ్యే సామ్యూల్,జనసేన పార్టీ నాయకులు బొమ్ముల గంగరాజు, కటకం చలం, అడపా శ్రీనివాస్, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

సెలవు దినాల్లో తరగతులు నిర్వహణ చాలా దారుణం

- విద్యాసంస్థలు దోరణిపై అధికారులు నిమ్మకునీరెత్తినట్లు వ్యవహారం

రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:

రాజమండ్రి నగరంలో పబ్లిక్ హాలిడే అయినా కొన్ని విద్యాసంస్థలు నడుస్తున్న పట్టించుకోని అధికారులు. ఈ ప్రైవేట్, కార్పోరేట్ విద్యాసంస్థలు పబ్లిక్ హాలిడే అయినా పోటీ వ్యవస్థలో పడి విద్యార్థులను ఇబ్బంది గురిచేసే విదంగా సెలవు దినాల్లో సెలవు ఇవ్వకుండా చేసి విద్యార్థులను పోటీల్లోకి లాగేసి మర్క్ రాకపోతే ఎందుకు పనికి రారు అనే విధంగా చేసేసి వాళ్ళని ఆత్మహత్య చేసుకునే విధంగా చేసేసి,పబ్లిక్ హాలిడే లో కూడా తరగతులు జరపడం చాలా దారుణం దీని భారత విద్యార్థి ఫెడరేషన్ తూర్పుగోదావరి జిల్లా కమిటీ వ్యతికరికిస్తుంది. తూర్పుగోదావరి జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు వై.భాస్కర్,ఎన్.రాజా మాట్లాడుతూ పబ్లిక్ హాలిడే లో కూడా విద్యాసంస్థలు నడిపి విద్యార్థుల బుర్రలకు ప్రశాంతత లేకుండా చేయటం దారుణమని, కొన్ని విద్యాసంస్థలు ఇవాళ నడుపుతున్నా అధికారులు పట్టనట్టు ఉండటం దారుణం అని అన్నారు. ఇవాళ బాబు జగజ్జివన్ రావు జయంతి సందర్భంగా పబ్లిక్ హాలిడే అయినా సెలవు ఇవ్వకుండా ఉన్న విద్యాసంస్థల మీద చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.

వరుపుల సుబ్బారావు వెంటే మేము సైతం

-గొల్లపల్లి కాశీ విశ్వనాథ్,గొల్లపల్లి సురేష్

ఏలేశ్వరం: ఏప్రిల్ 5 : విశ్వం వాయిస్ న్యూస్....

కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లిలో ఎఎబి చైర్మన్,మాజీ ప్రతిపాడు మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లపల్లి కాశీ విశ్వనాథ్ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి కాకినాడ వైసీపీ ఎంపీ అభ్యర్థి చలమలశెట్టి సునీల్,ప్రతిపాడు ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సుబ్బారావు,ఎమ్మెల్సీ అనంత ఉదయ్ భాస్కర్ హాజరయ్యారు.వరుపుల సుబ్బారావుని వైసీపీ అధిష్టానం ఇన్చార్జిగా ప్రకటించిన్నప్పటి నుండి ప్రతి గ్రామం తిరుగుతూ స్థానిక వైయస్సార్సీపీ శ్రేణులను కలిసికొని ఆత్మీయ సమావేశాలు ఏర్పాటు చేసి పార్టీ గెలుపు కోసం పనిచేయాలని కోరుతున్నారు.పెద్దనాపల్లి గ్రామానికి ఆత్మీయ సమావేశానికి విచ్చేసిన చలమల శెట్టి సునీల్, అనంత ఉదయ భాస్కర్,వరుపుల సుబ్బారావులకి గొల్లపల్లి బ్రదర్స్ వారి అనుచరులతో కలిసి ఘన స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ మంత్రి,కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం స్వయానా బామ్మర్ది అయిన గొల్లపల్లి కాశీ విశ్వనాథ్ తో పాటు ఉప సర్పంచ్ గొల్లపల్లి సురేష్,మాజీ సర్పంచ్ కర్రి పోలరామాంజనేయులు,మాజీ ఎంపీటీసీ భీశెట్టి వెంకటరమణలతో పాటు పలువురు తమకు మద్దతుగా నిలవడం శుభపరిణామన్నారు.ఈ కార్యక్రమంలో శంఖవరం ఎంపీపీ పర్వత రాజబాబు, మండల పార్టీ అధ్యక్షుడు అడపా పార్థసారథి, జడ్పీటీసీ బెహరా రాజరాజేశ్వరి దొరబాబు,సర్పంచులు సూతి వీర కృష్ణ ప్రసాద్,బీశెట్టి అప్పలరాజు,బేరి అరవిందస్వామి,పీతల నూకరాజు,కో ఆప్షన్ మెంబెర్ పసల నాగేశ్వరరావు,స్థానిక వైసీపీ నాయకులు గొల్లపల్లి శ్రీరామ కనకరాజు,వేగి వీరప్రభాకర్,కోడెల నాగేశ్వరావు,జంపా నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్ బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు...

ఏలేశ్వరం: ఏప్రిల్ 5 : విశ్వం వాయిస్ న్యూస్...

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజవర్గం ఏలేశ్వరం మండల పరిధిలో అన్ని దళితువాడల్లో మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. అన్ని గ్రామాల్లో వేడుకల్లో స్వీట్లు పంపిణీ చేసి బాబు జగజీవన్ రామ్ దళితులకు చేసిన మేలులను గుర్తు చేసుకున్నారు. ఏలేశ్వరం నగర పంచాయతీ పరిధిలో 11వ వార్డులో జగజీవన్ రామ్ అభిమానుల సమక్షంలో జయంతి ఉత్సవాలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి వరు పుల సుబ్బారావు చేతుల మీదగా పాలాభిషేకం చేయించి పూలదండలు వేసినారు అనంతరం వరుపుల సుబ్బారావు మాట్లాడుతూ బాబు జగజ్జీవన్ రామ్ తంతి తపాలా రైల్వే శాఖ అనేకమైన ఉన్నతమైన పదవులు చేపట్టి దళిత జాతికు అండ దండలుగా నిలబడ్డారని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆయన కుమార్తె మీరా కుమారి రాష్ట్రపతిగా కూడా పనిచేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు ఎంతోమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత ఆయనదని తెలియజేశారు ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా పట్టణ టౌన్ అధ్యక్షులు సిడగం వెంకటేశ్వరరావు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల నాయకులు గొల్లపల్లి కాశీ విశ్వనాథ్, సీనియర్ కౌన్సిలర్ సుంకర రాంబాబు, సామంతుల సూర్య కుమార్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ జువ్విన రాఘవమ్మ వీర్రాజు, మాజీ కౌన్సిలర్ మలకల వేణు,6 వ వార్డ్ ఇంచార్జ్ గొడుగు నాగేంద్ర, తొండరపు రాంబాబు, 5 వ వార్డ్ ఇంచార్జ్ వాడపల్లి శ్రీను, గోడత ప్రకాష్ రావు, పైల విజయ, రాచర్ల రమేష్,డేగల వెంకటరమణ, గోడత రాజు ,కాకాడ చక్రవర్తి తదితర నాయకులు మహిళలు పాల్గొన్నారు.

బాబు జగజ్జీవన్ రామ్ ఉన్నత ఆశయాలు కలిగిన వ్యక్తి బాబు జగజ్జీవన్ రామ్

రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:

శుక్రవారం ఉదయం స్థానిక గోకవరం బస్టాండ్ వద్ద ఉన్న రాజమహేంద్రి మహిళా జూనియర్,డిగ్రీ మరియు పీ.జీ. కళాశాలలో డాక్టర్ బాబు జగజ్జీవన రామ్ జయంతి వేడుక ఘనంగా జరిగింది. ముందుగా కళాశాల సెక్రెటరీ కరస్పాండ్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి బాబు జగజ్జీవన రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా టి.కె. విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ బాబు జగజ్జీవన్ రామ్ 5 తారీకు ఏప్రిల్ 1908లో జన్మించారని,ఈయన పేరు పొందిన స్వతంత్ర సమరయోధుడని, సంఘసంస్కర్తని,రాజకీయవేత్త అని, ఈయన బీహార్ రాష్ట్రానికి చెందిన వారిని, ఈయన బాపూజీ గా ప్రసిద్ధుడని, భారత పార్లమెంట్లో 40 ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా భారతదేశ తొలి ఉప ప్రధానిగా చేశారని ఆయన ఎంతో ఉన్నత ఆశయాలు కలిగిన వ్యక్తి అని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ పి.ఓ. లు డి.వీర వెంకట్రావు,ఎం.కే.ఎస్. ప్రసాద్, లైబ్రేరియన్ విజయ వేణి, సుధారాణి,వీరలక్ష్మి,సునీత, మాణిక్యం,వీరస్వామి, సురేష్,లక్ష్మి, నాగమ్మ,అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అఖిల్ విద్యాసంస్థల్లో ఏప్రిల్ 6న ద్వితీయ వార్షికోత్సవం-చైర్మన్ గంగాధర్...

ఏలేశ్వరం: ఏప్రిల్ 5 :విశ్వం వాయిస్ న్యూస్....

కాకినాడ జిల్లా ప్రత్తిపాడులో అఖిల్ ఐఐటీ టాలెంట్ స్కూల్ ఆవరణలో ద్వితీయ వార్షికోత్సవం ఏప్రిల్ 6వ తేదీన శనివారం నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అఖిల్ విద్యాసంస్థల చైర్మన్ ఇనకోటి గంగాధర్ తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేఎన్టీయూ ప్రొఫెసర్ డా.మురళీకృష్ణ విచ్చేయనున్నారని చైర్మన్ గంగాధర్ తెలియజేశారు.కావున స్కూల్లో చదివే పిల్లల తల్లిదండ్రులతో పాటు ప్రతి ఒక్కరూ విచ్చేసి ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసి మా చిన్నారులను ఆశీర్వదించాలని,ఎప్పటిలాగే అందరి ఆదరాభిమానాలతో ప్రతి చిన్నారిని ప్రతిభావంతులుగా తయారు చేయడంలో అఖిల్ ఐఐటీ టాలెంట్ స్కూల్ కృషి చేస్తుందని,మా అఖిల్ ఐఐటి టాలెంట్ స్కూల్ అభివృద్ధికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే సిపిఐ ఎంఎల్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి

- రాజమండ్రిలో విస్తృతంగా సిపిఐ ఎంఎల్ పార్టీ స్వతంత్ర అభ్యర్థి కెల్లా శ్రీదేవి ఎన్నికల ప్రచారం

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:

రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే సిపిఐ ఎంఎల్ అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ ఎంఎల్ రాష్ట్ర కమిటీ కార్యదర్శి రాజానగరం ఎమ్మెల్యే అభ్యర్థి పలివెల వీరబాబు పేర్కొన్నారు.శుక్రవారం రాజమహేంద్రవరం, లింగంపేట వాంబే కాలనీలో సిపిఐ ఎంఎల్ పార్టీ తరపున రాజమండ్రి ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న కెల్లా శ్రీదేవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి జరగాలంటే సిపిఐ ఎంఎల్ సిపిఐ ఎంఎల్ పార్టీ అధికారంలోకి రావాలని పేర్కొన్నారు. రాజమండ్రిలో పలు ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వాంబే కాలనీలో సమస్యలు పరిష్కరించి అభివృద్ధి దిశగా పట్టణాన్ని సుందరీకరిస్తామని అన్నారు. సిపిఐ ఎంఎల్ పార్టీ తరపున రాజమండ్రి అభ్యర్థిగా పోటీ చేస్తున్న కెల్లా శ్రీదేవి మాట్లాడుతూ రాజమండ్రి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని గెలిపిస్తే ఇల్లు పట్టాలు మంజూరు చేస్తానని, వడ్డీ లేని రుణాలు అందిస్తానని, అభివృద్ధి,సంక్షేమ పథకాలు అందిస్తానని అన్నారు.ఎన్నికల ప్రచారంలో గోపాలపురం ఎమ్మెల్యే అభ్యర్థి నందమూరి చిట్టి స్వామి, మజ్జి ఆదిలక్ష్మి,తుమ్మ నాగమ్మ, నామాన్ని దుర్గ,మజ్జి కోమల,పావని, రామేశ్వరపు అఖిల,మిరియాల కుమారి తదితరులు పాల్గొన్నారు.

సుభాష్ కు మద్దతుగా టీడీపీలో భారి చేరికలు

విశ్వం వాయిస్ న్యూస్ : రామచంద్రపురం నియోజకవర్గం అంబేద్కర్ కోనసీమ జిల్లా కే గంగవరం మండలం కుందూరు గ్రామంలో పామర్తి బాబి అధ్యక్షతన బిజెపి జనసేన టిడిపి ఉమ్మడి అభ్యర్థి వాసంశెట్టి సుభాష్,జనసేన ఇంచార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్,రేపు శీను,సమక్షంలో వైసీపీ నుంచి టిడిపి జనసేనలోకి భారీగా జాయిన్ అయ్యారు.వీరందరూ కూడా సుభాష్ మద్దతు ప్రకటిస్తూ రాబోయే ఎలక్షన్స్ లో అత్యధిక మెజారిటీతో గెలుపు దిశగా తామంతా కలిసి పని చేస్తామని,కుందూరు నుంచి మెజారిటీ ఓట్లు వచ్చేలా పనిచేస్తామని, సుభాష్ కు మద్దతు ఇచ్చారు.ఈకార్యక్రమంలో కుందూరు నుంచి అన్ని కులాల నుంచి చేరికలలు బాగా జరిగాయి సుమారుగా సుమారుగా 200 నుంచి 300 వరకు చేరికలు జరిగాయి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా రామచంద్రపురం నియోజకవర్గంలో వాసంశెట్టి సుభాష్ ఎమ్మెల్యేగా గెలుస్తారని కుందూరు గ్రామ ప్రజలంతా కూడా ప్రజలందరూ కూడా నమ్మకంతో ఉన్నారు.

బత్తుల వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో వంగలపూడి లో ఎన్నికల ప్రచారం

సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం వంగలపూడి గ్రామంలో రాజానగరం నియోజకవర్గ శాసనసభ స్థానం నుండి టిడిపి జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న బత్తుల బలరామకృష్ణను గ్లాసు గుర్తుపై ఓటు వేసి అత్యంత మెజార్టీలో గెలిపించాలని జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు కమిటీ కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి అభ్యర్థించారు. ప్రతీ ఇంటికి వెళ్లి బొట్టు పెట్టిపాంఫ్లెట్ ఇచ్చి బత్తులను గెలిపించాలని కోరారు .ఈ కార్యక్రమంలో గద్దె సురేష్ ,పోసి రత్నం, కారిచర్ల విజయ శంకర్, మట్టా వెంకటేశ్వరరావు, వలవల రాజా ,మండ రాంబాబు ,మండబుజ్జియ్య, చెరుకూరి వీరబాబు, ,ఏసు పాదం, మీరా షరీఫ్ (రాజు), వెంకటలక్ష్మి ,దేవి ,సుధా పార్వతి, అరుణ, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నిరాడంబరంగా బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమం



అమలాపురం (విశ్వం వాయిస్ న్యూస్)

గడియార స్తంభం సెంటర్లో మాదిగల పొలిటికల్ జే.ఎ.సి, డా. బాబూ జగజ్జీవన్ రామ్ ఎంప్లాయిస్ యూనియన్ , ఎం.ఇ.ఎఫ్. ఆద్వర్యంలో మాదిగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మడికి శ్రీరాములు అధ్యక్షతన భారత మాజీ ఉప ప్రదాని డా. బాబూ జగజ్జీవన్ రామ్ 116 వ జయంతి కార్యక్రమం శుక్రవారం ఎన్నికల కోడ్ దృశ్య నిరాడంబరంగా జరిగింది. ఈకార్యక్రమంలో బొమ్మి ఇజ్రాయిల్ ముఖ్య అథితిగా హాజరై జగజ్జీవన్ రామ్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిరి. ఈకార్యక్రమంలో జగజ్జీవన్ రామ్ ఉద్యోగుల సంఘం సభ్యులు , ఎం.ఇ.ఎఫ్ సభ్యులు మడికి శ్రీరాములు, మడికి సత్యనారాయణ, తెన్నేటి రాజబాబు, నౌంద్రు లక్ష్మణరావు, కె కృపావరం, న్యాయవాది యార్లగడ్డ రవీంద్ర, జంగా బాబూరావు, మట్టా నాగేశ్వరరావు, ముమ్మిడివరపు వెంకటేశ్వరరావు, తొత్తరమూడి మహేశ్వరరావు, నేదునూరి వెంకటరెడ్డి, నవుంద్రూ వాడపల్లి, మంగళంపల్లి అంజిబాబు, చదలవాడ జయరావు, పెదపూడి ఏడుకొండలు, మల్లిపూడి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు .

బాబు జగజ్జీవన్ రామ్ జయంతి

అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ . అట్టడుగు వర్గాల అభ్యున్నతి, అణగారిన ప్రజల సమాన హక్కుల కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన పోరాటం మర్చిపోలేనిది. స్వాతంత్ర్య సమరయోధుడిగా, ఉపప్రధానిగా దేశసేవకు అంకితమైన ఆయన జీవితం స్ఫూర్తిదాయకం. నేడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ ఘన నివాళులు.

ఆదర్శనీయుడు బాబూ జగ్జీవన్ రామ్ : ఎమ్మెల్యే కన్నబాబు

కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్: అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అనేక సంస్కరణలు తీసుకువచ్చిన మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ ఆదర్శనీయుడని మాజీ మంత్రి, కాకినాడ రూరల్ రూరల్ ఎమ్మెల్యే కురసాల కన్నబాబు అన్నారు. శుక్రవారం రమణయ్యపేట వైద్యనగర్ క్యాంపు కార్యాలయంలో జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.. కన్నబాబు మాట్లాడుతూ దళిత, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికై పోరాటాలు చేసిన ఎందరో త్యాగధనుల స్ఫూర్తితో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన సాగించడం జరుగుతుందని పేర్కొన్నారు. భారతదేశంలో పుట్టిన మహానాయకుల్లో ఒకరు బాబు జగ్జీవన్ రామ్ అని, దళితుల అభ్యున్నతి కోసం జీవితాన్ని అంకితం చేసిన జగ్జీవన్ రామ్ జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమన్నారు. స్వాతంత్ర్య సమర యోధుడిగా అనేక పోరాటాలు చేయడమే కాక స్వాతంత్ర్యం వచ్చిన తరువాత రాజ్యాంగ కమిటీ సభ్యుడిగా, రైల్వే శాఖ మంత్రిగా, వ్యవసాయ శాఖ మంత్రిగా అదేవిధంగా భారతదేశ ఉప ప్రధానిగా పనిచేసిన జగ్జీవన్ రామ్ ఆయా పధవులకే వన్నె తెచ్చిన నాయకుడని కొనియాడారు. హరిత విప్లవంలో సాధించడంతో జగ్జీవన్ రామ్ పాత్ర ఎంతో కీలకమైనదని, అట్టడుగు స్థాయి నుండి అత్యున్నత స్థాయికి ఎదిగి దళితుల ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలిచిన మహోన్నత నాయకుడు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. అనంతరం కాకినాడ రూరల్ వైఎస్సార్ సిపి నాయకులు, కార్యకర్తలు బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ కురసాల సత్యనారాయణ, రాష్ట్ర ఎస్సి మాల కార్పొరేషన్ డైరెక్టర్ జంగా గగారిన్, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ అనుసూరి ప్రభాకర్, జడ్పిటిసి నురుకుర్తి రామకృష్ణ, ఎంపిపి గోపిశెట్టి పద్మజాబాబ్జి, దళిత రచయిత సవిలే రాజేష్, మండల ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి చిల్లి దేవరాజు, బిసి సెల్ ప్రధాన కార్యదర్శి తర్లంపూడి నాని, మండల సేవాదళ్ అధ్యక్షుడు ఎం.కృష్ణంరాజు, బిసి సెల్ కార్యదర్శి కోమలి సత్యనారాయణ, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి గిరీష్, ధర్మారావు, పెదపూడి సతీష్ కుమార్, ఎంఆర్.పి.ఎస్ కాకినాడ టౌన్ ప్రెసిడెంట్ పలివెల విజయ్ కుమార్, ఎం.ఆర్.పి.ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బజ్జంగి సుధాకర్, దళిత రచయిత సవిలే రాజేష్, నేరేడిమిల్లి రత్నరాజు, సవరపు నాగరాజు, తిరుమలరావు, నేమాడి సత్యం, పంపన రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వాకర్స్ యోగా లాఫింగ్ క్లబ్ వృద్ధాప్య పింఛన్లు పంపిణీ కార్యక్రమం

రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ దినపత్రిక:

వాకర్స్ యోగా లాఫింగ్ క్లబ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఎస్.కె.వి.టి.డిగ్రీ కళాశాల ప్రాంగణం ఆనందా గార్డెన్స్ లో క్లబ్ అధ్యక్షుడు శనపతి సత్తిబాబు అధ్యక్షతన వృద్ధులకు పింఛన్లు పంపిణీ చేశారు.ముఖ్య అతిధులుగా విచ్చేసిన హితకారిణి సమాజం మాజీ చైర్మన్,ఆర్యాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు పూర్వ చైర్మన్ చల్లా శంకరరావు, ఆవపాటి సత్యనారాయణ మూర్తి (మాజీ అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ ఎ.పి.మెడికల్స్),నార్ల శివాని ప్రియ (సామాజిక వేత్త) లను క్లబ్ కార్యదర్శి గుబ్బల గంగా భవాని వేదిక మీదకు ఆహ్వానించారు.ముఖ్య అతిథి చల్లా శంకర్రావు మాట్లాడుతూ గత 13 సంవత్సరాల నుంచి పేదలైన వృద్ధులకు వివిధ రూపాల్లో సేవలు చేయడం ఆ భగవంతుడికి సేవ చేయడంతో సమానమని కొనియాడారు.క్లబ్ కు సహాయసహకారాలు అందిస్తామని ముఖ్య అతిథులు చెప్పారు.అనంతరం ముఖ్య అతిథుల చేతులమీదుగా ఒక్కొక్కరికి రూ.500 చొప్పున 80 మందికి మొత్తం రూ.40,000 వృద్ధాప్య పింఛన్లు వృద్ధులకు అందచేశారు.గుబ్బల గంగా భవాని వృద్ధులకు మజ్జిగ ప్యాకెట్లు,రొక్కం అప్పారావు అల్పాహారం అందచేశారు.క్లబ్ సభ్యుల చేతుల మీదుగా ముఖ్య అతిథులకు సన్మానం జరిగింది.అలాగే వి.టి. డిగ్రీ కళాశాలలో చదువుతున్న తాడేపల్లి సూర్య అనే విద్యార్థి యోగాలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు సాధించినందుకు క్లబ్ సభ్యులు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ మాజీ అధ్యక్షులు దుబ్బిరెడ్డి చిన వెంకట్రావు,సూరపురెడ్డి తాతారావు,ఇతర సభ్యులు అనసూరి శ్రీనివాస్,బొల్లా పెద సత్తిబాబు,ఉప్పులూరి కాశీ విశ్వనాథం,కె.రామినాయుడు,లంకే శ్రీదేవి, మొగల్తూరు దుర్గ, రామబ్రహ్మం, రామకృష్ణ , బాపూజీ తదితరులు పాల్గొన్నారు.అద్దేపల్లి సుగుణ వృద్ధులకు చేతి బ్యాగులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంఅంతా క్లబ్ వ్యవస్థాపకుడు పామర్తి గోపాలరావు ఆధ్వర్యంలో జరిగింది.

వైసీపీ చాప చుట్టేయడం ఖాయం

- 48వ డివిజన్ లో కూటమిని గెలిపించాలని పిల్లి దంపతులు ప్రచారం

కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్: రానున్న ఎన్నికల్లో వైసీపీ చాప చుట్టేయడం, చంద్రబాబు నేతృత్వంలో కొత్త ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని టీడీపీ కాకినాడ రూరల్ నియోజకవర్గ కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి దంపతులు ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం కాకినాడ రూరల్ పరిధిలోని కాకినాడ అర్బన్ పరిధిలోని 48వ డివిజన్లో టీడీపీ, జనసేన, బిజెపి ఉమ్మడి అసెంబ్లీ, పార్లమెంట్ అభ్యర్థులు పంతం నానాజీ, తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కి మద్దతుగా ఎన్నికల ప్రచారం కొనసాగించారు. ఉమ్మడి అభ్యర్థి పంతం నానాజీ తనయుడు పంతం సందీప్, కోకోఆర్డినేటర్ కటకం శెట్టి ప్రభాకర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసిరెడ్డి ఏసుదాసు, మాజీ జెడ్పిటిసి సభ్యులు నులుకుర్తి వెంకటేశ్వరరావులతో కలిసి గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను వివరించి ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో పిచ్చి తుక్లక్ పాలన సాగుతోందన్నారు. ల్యాండ్, శాండ్, లిక్కర్ మాఫియాలు యదేచ్ఛగా దోచుకుంటున్నాయని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని దివాళా తీయించిందన్నారు. అభివృద్ధి అనేది కానరా కుండా పోయిందని అన్నారు. నిధులన్నీ వైసీపీ నేతల జేబుల్లోకి వెళ్లాయని, స్వప్రయోజనాలకే వాడారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేసిందన్నారు. రాష్ట్రంలో ప్ర జలు మార్పు కోరుకొంటున్నారని, ఆ మార్పు కేవలం కూటమితోనే సాధ్యమని విశ్వసిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు కోణాల కృష్ణ, చింతపల్లి సత్తిబాబు, కరెడ్ల గోవిందు, గౌతు సూర్యనారాయణ, మాగాపు మహేష్, ఏ రాంబాబు, గోకులం శ్రీను, బుర్రి బాబ్జి, ముమ్మడి వాసు, నారాయణరావు, మాలతి, తాతీలు, గౌతు చిన్నా, రంబాల వెంకటేశ్వరరావు, గంజా రాంబాబు, జంక్షన్ బాబ్జి, ఎలగా లోవరాజు, కొమిరిశెట్టి నర్సింగరావు, దొమ్మేటి వెంకట రమణ,బొజ్జ భవాని సాంబశివరావు, పలివెల త్రిమూర్తులు గాయత్రి, గుత్తుల లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

మాదిగలకు న్యాయం చేకూరుతుందని అందుకే మందకృష్ణ మాదిగ మద్దతు

ఎన్డీయే అభ్యర్థులు సత్యానందరావుహరీష్ కు మద్దతు తెలిపిన ఎంఆర్పీఎస్,ఎమ్మెస్పీ సంఘాలు

కొత్తపేట ఏప్రియల్ 5. విశ్వం వాయిస్ న్యూస్.

తెలుగుదేశం, జనసేన, భాజపా పార్టీల ఉమ్మడి అభ్యర్థులుగా పోటీ చేస్తున్న బండారు సత్యానందరావు, గంటి హరీష్ మాధుర్ లకు తమ పూర్తి మద్దతు తెలియజేస్తున్నానని ఎంఆర్పీఎస్,ఎమ్మెస్పీ సంఘాలు ప్రకటించాయి. కొత్తపేటలోని బండారు బులిసత్యం, చంద్రవతి కాపు కల్యాణ మండపంలో జరిగిన ఎంఆర్పీఎస్, ఎమ్మెస్పీ సంఘాల సమావేశానికి సత్యానందరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంఆర్పీఎస్, ఎమ్మెస్పీ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఎన్డీయే కూటమితో అటు రాష్ట్రానికి ఇటు మాదిగలకు న్యాయం చేకూరుతుందని అందుకే మా సంఘాల అగ్ర నాయకులు మందకృష్ణ మాదిగ మద్దతు తెలిపారని అన్నారు.అందుకే అజాతశత్రువు అయిన కొత్తపేట ఎన్డీయే ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావుకు మరియు ఎంపీ అభ్యర్థి గంటి హరీష్ కు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే అభ్యర్థి సత్యనందరావు మాట్లాడుతూ తమకు మద్దతు తెలిపిన సంఘాలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు.మాదిగల ఏరియాలలో సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.మాదిగలకు కావలసిన అభివృద్ధికి హరీష్ తో కలసి కృషి చేస్తానని సత్యానందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో యార్లగడ్డ సత్తిబాబు,ముమ్మిడివరపు చినసుబ్బారావు,దూలి జయరాజు, సవరపు భైరవమూర్తి,,కొమ్మర వీరరాఘవులు, గంధం యాకోబు,నూటికుర్తి సత్యనారాయణ,ఆకుమర్తి మోహన్,లంక రామకృష్ణ, ఆకుమర్తి భాస్కరరావు,కాపా నాగరాజు,కాముజు శ్రీనివాస్, సవరపు శ్రీను,రాచర్ల అరుణ్ కుమార్, ముప్పిడి రాజు, కొడమంచిలి చిరంజీవి, ఖండవిల్లి వెర్రయ్య,లోటుకుర్తి చిన్నా,వీధి చిరంజీవి,కొమ్ము నారాయుడు,లంక వెంకటరమణ,చిర్రా నాగరాజు, ఉండ్రాజవరపు నాగేశ్వరరావు, లంక సూర్యప్రకాశరావు,లంక సుబ్రహ్మణ్యం, గోనపాటి రమేష్,ముప్పిడి రాజు, యార్లగడ్డ మమ్మీ, గుంజ మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

డా.ద్వారపూడి శ్రీను ను సత్కరించిన కాకినాడ పాస్టర్స్

- అక్షయ ఆహారం 4వ వార్షికోత్సవ నిర్వాహకులు పాస్టర్ థామస్ అభినందనీయులు

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ దినపత్రిక:

కాకినాడ జిల్లా నడకుదురు గ్రామంలో పాస్టర్ థామస్ ఆధ్వర్యంలో అక్షయ ఆహారం 4వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలువురు పాస్టర్స్, క్రైస్తవులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన డా.ద్వారపూడి శ్రీనును పాస్టర్ థామస్ మరియు ఇతర పాస్టర్లు అందరి సమక్షంలో ఘనంగా సన్మానించారు.థామస్ మాట్లాడుతూ డా.ద్వారపూడి శ్రీను సి.సి.యమ్ చారిటబుల్ ట్రస్టు ద్వారా వందల కుటుంబాలకు జాతీయ స్థాయిలో సహాయాలు చేశారు. ఈ మధ్య కాలంలో హెూఫ్ తియాలజీకల్ యూనివర్సిటీ ఢిల్లీ వారిచే గౌరవ డాక్టరేట్ అవార్డును అందుకున్నారు. కులమతాలకు అతీతమైన వారి సేవ అభినందనీయమని అన్నారు. ఇంకా పలువురు పాస్టర్స్, పెద్దలు ప్రసంసించారు.డా.ద్వారపూడి శ్రీను మాట్లాడుతూ అక్షయ ఆహారం అనే ఆధ్యాత్మిక కార్యక్రమం ప్రతిఒక్కరికి ఎంతో ఉపయోగపడుతుంది. ప్రతిరోజూ తెల్లవారుజామున 5 గంటలకు ఆడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆధ్యాత్మిక ప్రసంగాలను వినిపిస్తూ, ఎంతో మందిని ఆధ్యాత్మికంగాను, ఆత్మీయంగాను అందరినీ ఎంతో బలపరుస్తున్న ఈ కార్యక్రమం అభినందించదగినది.దైవ చింతన కలిగిన ప్రతివారు ఉచితంగా పాల్గొనవచ్చని అన్నారు.ఈరోజు నన్ను ప్రత్యేకంగా ఆహ్వానించి సత్కరించడం చాల సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇమ్మానుయేల్,రాజ్ కుమార్, శ్రీను, కార్తీక్, ప్రదీప్ కుమార్, తిమోతి, శ్యామ్,అండమాన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించిన వరుపుల సుబ్బారావు...

ఏలేశ్వరం :ఏప్రిల్ 5 : విశ్వం వాయిస్ న్యూస్...

సామాన్య కుటుంబంలో పుట్టి ప్రజాసేవ చేయడంలో ముందుండే వారిలో కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం పెద్దనాపల్లి గ్రామానికి చెందిన మన చారిటబుల్ ట్రస్ట్ అధినేత,వైసీపీ యువ నాయకుడు వేగి వీర ప్రభాకర్ ముందుంటారు.పెద్దనాపల్లి గ్రామంలో మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయన మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు.ఈ మజ్జిగ చలివేంద్రాన్ని ప్రత్తిపాడు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి,మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు ప్రారంభించి,ఆయన చేతుల మీదుగా ప్రజలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వరుపుల సుబ్బారావు మాట్లాడుతూ పేద ప్రజల,బాటసారుల దాహార్తిని తీర్చేందుకు వేసవికాలంలో చలివేంద్రం ఏర్పాటు చేసిన వేగి వీర ప్రభాకర్ ని అభినందించారు.యువత ప్రతి ఒక్కరు కూడా ఆయన ఆదర్శంగా తీసుకుని ముందుకు నడవాలని కోరారు.

ఇంటింటికీ తిరిగి సూపర్ సిక్స్ పథకాలను పంపిణీ

పేరవరం గ్రామంలో ప్రజాగళం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సత్యానందరావు

కొత్తపేట ఆత్రేయపురం ఏప్రియల్ 5. విశ్వం వాయిస్ న్యూస్.

ఆత్రేయపురం మండలం పేరవరం గ్రామంలో జరిగిన ప్రజాగళం ఎన్నికల ప్రచార కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశం,జనసేన,భాజపా ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి సూపర్ సిక్స్ పథకాలను పంపిణీ చేశారు.రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రాగానే బీసీలకు 50 సంవత్సరాలకే 4 వేల రూపాయల పెన్షన్ ని అందించడం జరుగుతుందని తెలిపారు.అన్ని వర్గాలకు వారు అభివృద్ధి చెందేలా పథకాలు ఉన్నాయని వివరించారు. మహిళలకు పెద్దపీట వేస్తుందని మహాశక్తి పథకాలు వారి ఆర్థిక పురోగతిని పెంచుతాయని సత్యానందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ మరియు ఆత్రేయపురం మండల మరియు పేరవరం గ్రామ తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత, మొదలగువారు పాల్గొన్నారు.

వైసీపీ సీనియర్ కార్యకర్త నాగేశ్వరావు మృతి

విశ్వం వాయిస్ న్యూస్: రామచంద్ర పురం నియోజక వర్గం తిప్పరాజుపాలెం మాజి ఎంపీటీసీ కాంగ్రెసు. వైస్సార్సీపీ సినియార్ కార్యకర్త ముడికి నాగేశ్వర రావు యాక్షీడెంట్‌జరిగి మృతి చెందారు అయన మృతికి వైస్సార్సీపీ నాయ కులు కార్యకర్తలు, అభిమానులు అందరూ చింతిస్తూ అయిన పవిత్ర ఆత్మ కు శాంతి చేకూరాలని ఆశిస్తూ దేవుని కోరిప్రార్థిస్తున్నను.అంద్రంగి గ్రామం లోని రామచంద్రపురం ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాష్ గడపగడపకు కార్యక్రమంలో వుండగా నాగేశ్వరరావు మృతి వార్త తెలియగానే అశ్చర్యనికి గురైనారు. అలానే అయిన పవిత్ర ఆత్మ కు శాంతి చేకూరాలని ఆశిస్తూ సర్థంజిలి తెలుపుతు గడపగడప కార్యక్రమం నిలిపి వేసి హొటహొటున పరమర్శకి వెళ్లినారుమన సూర్యప్రకాష్ మరియు నాయకులు,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

జిల్లా పార్లమెంటరీ కూటమి ఉమ్మడి సమన్వయ సమావేశం

అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్

సమావేశానికి డుమ్మా కొట్టిన జనసేన ఎమ్మెల్యే అభ్యర్థులు.. కేవలం అయితాబత్తుల అనందరావు, వేగుళ్ల జోగేశ్వరావు, వాసంశెట్టి సుభాష్, హరీష్ మాధుర్ హాజరు.రేపటి నుండి ఎన్నికల ప్రచారం లో కూటమి అభ్యర్థులందరూ కలిసి పనిచేస్తామని ఎన్ డి ఎ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకు వస్తామని ఉమ్మడి కూటమి పై ఎవరికి అపోహలు వద్దని విజయం ఎన్ డి ఎ ప్రభుత్వానిదేనని కూటమి నాయుకులు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నాయుకులు అందరూ పాల్గొని చేయి చేయి కలిపి జై జనసేన జై తెలుగుదేశం జై బి జె పి అంటూ నినాదాలు చేశారు

అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కన్నబాబు

కరప, విశ్వంవాయిస్ న్యూస్: మండలపరిధిలోని పెనుగుదురు గ్రామంలో పునర్నిర్మించిన ఆలయంలో దుర్గాదేవి అమ్మవారి విగ్రహప్రతిష్ట కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పెనుగుదురు, పరిసర గ్రామాలనుంచి భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. కాగా కాకినాడ రూరల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కురసాల కన్నబాబు, ఎంపీపీ పెంకే శ్రీలక్ష్మీ సత్తిబాబు, పెనుగుదురు, కరప గ్రామసర్పంచ్ లు రెడ్డిపల్లి వెంకటమాధవి రమేష్, సాదే ఆశాజ్యోతి కుమార్, వైఎస్సార్సీపీ మండల యూత్ అధ్యక్షులు పెంకే సత్తిబాబు, కొప్పిశెట్టి భవన్నారాయణ, పితాని శ్రీను, పెంకే మహేహష్, మేడిశెట్టి శ్రీను, బండారు సతీష్, తుమ్మలపల్లి శ్రీను తదితర గ్రామ నాయకులు దుర్గాదేవి అమ్మవారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించారు.

మానవులందరు సమానం... ఖుర్ఆన్ సందేశం....

మండపేట, విశ్వం వాయిస్ న్యూస్:: –జమాఅతె ఇస్లామీ ఆధ్వర్యంలో స్థానిక గాంధీనగర్ మశీదులో ఏర్పాటు చేసిన ఆత్మీయ ఇఫ్తార్ విందులో జమాఅతె రాష్ట్ర సలహామండలి సభ్యులు కే ఎం ఏ సుభాన్ పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇస్లాం మానవులందరు సమానులే అని సందేశమిస్తుందని పేర్కొన్నారు. ఖుర్ఆన్ వాక్యాల ద్వారా తెలుస్తుందని పేర్కొన్నారు.ఇందులో భాగంగా ఖుర్ఆన్ ఇస్లాం ప్రజలందరికీ ఆర్థిక సమానత్వం,న్యాయపరమైన సమానత్వం,సామాజిక సమానత్వాన్ని ఇస్లాం అందిస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జమాఅతె రాష్ట్ర కార్యదర్శి ఎస్ ఎం షరీఫ్,జిల్లా అధ్యక్షుల అమిర్,స్థానిక అధ్యక్షులు అబుల్ ఆలా,దళిత సంఘ నాయకులు,జమాఅతె సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉండే పార్టీ తెలుగుదేశం పార్టీ : నారా భువనేశ్వరి

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని గత సంవత్సరం సెప్టెంబర్ నెల 9 వ తేదీన వైసిపి ప్రభుత్వం అక్రమంగా అరెస్ట్ చేసిన వార్తను విని తట్టుకోలేక మరణించిన కార్యకర్తల మరియు అభిమానుల కుటుంబాలను చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి గారు "నిజం గెలవాలి" అనే పేరుతో రాష్ట్రవ్యాప్తంగా పరామర్శించడం జరుగుతుంది.

ఈ కార్యక్రమంలో భాగంగా చంద్రబాబు నాయుడు గారి అరెస్టు వార్తను విని తట్టుకోలేక మృతి చెందిన నంద్యాల 34 వ వార్డు వి.సి.కాలనీ కు చెందిన గాజుల అబ్దుల్ రహీం (52 సం") అలాగే 13 వ వార్డు టెక్కే కు చెందిన వేములపాడు గురువరాజు (34 సం") కుటుంబాలను పరామర్శించడానికి నంద్యాలకు విచ్చేసిన తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు గారి సతీమణి నారా భువనేశ్వరి గారిని మాజీ మంత్రివర్యులు నంద్యాల టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ గారు మరియు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ గారు స్వాగతం పలికి దగ్గరుండి ఆమెను మృతిచెందిన టీడీపీ కార్యకర్తల కుటుంబాలను భువనేశ్వరమ్మ గారికి పరిచయం చేయడం జరిగింది.

ఈ సందర్భంగా నారా భువనేశ్వరి గారు మాట్లాడుతూ కార్యకర్తలకు అండగా ఉండే పార్టీ ఏదైనా ఉంది అంటే అది ఒక తెలుగుదేశం పార్టీ అన్నారు . ప్రజల సంక్షేమం , ప్రజల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తూ ఎప్పటికప్పుడు కార్యకర్తలను కాపాడుకుంటూ తెలుగుదేశం పార్టీ ఉంటుందని . చంద్రబాబు గారు చేసిన అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని కూటమి అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్ గారు, నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి గారు, మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి గారు , రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఏ.వి.సుబ్బారెడ్డి గారు, రాష్ట్ర కార్యదర్శులు తులసి రెడ్డి గారు , ఏవిఆర్ ప్రసాద్ గారు , జిల్లాల శ్రీరాములు గారు , 34 వ వార్డ్ టిడిపి ఇంచార్జి అహ్మద్ హుస్సేన్ , 13 వ వార్డ్ టీడీపీ ఇంచార్జి మాజీ కౌన్సిలర్ మధు సాయి గారు, నంద్యాల పట్టణ, నంద్యాల మండల %ఉ% గోస్పాడు మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.

పర్వత రాజబాబు సమక్షంలో వైసిపిలోకి చేరికలు

శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని మండల కేంద్రం శంఖవరంలో మండల ప్రజా పరిషత్తు అధ్యక్షుడు పర్వత రాజబాబు సమక్షంలో స్థానిక అంబేద్కర్ కాలనీకి చెందిన సామర్ల నాగార్జున, గెద్ధాటి నాగేశ్వరరావు, శీకోలు డేవిడ్ రాజ్, మడికి కుమార్, పులి ఏసుబాబు, బోడపాటి చెల్లారావు, మొయ్యా సత్యవతి, నడిపల్లి దుర్గా ప్రసాద్, బోడపాటి మణ్ణియ్య వారి అనుచరులతో కలిసి శుక్రవారం సాయంత్రం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వీరందరికీ పార్టీ కండువాలు కప్పిన పర్వత రాజబాబు వారిని పార్టీలోనికి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీపి రాజబాబు మాట్లాడుతూ... రాష్ట్రంలోని ప్రజలకు అండగా నిలిచిన ముఖ్యమంత్రి జగన్, వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు వివిధ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అహర్నిశలు కృషి చేస్తున్నారని అన్నారు. ఒక పెద్ద కొడుకుగా బాధ్యత తీసుకుని ప్రతీ కుటుంబంలోనూ వారికున్న అర్హతలే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను జగన్ అందిస్తున్నారని పర్వత అన్నారు. ప్రజా సంక్షేమమే పరమావధిగా, దేశంలోని ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి చేయని రీతిలో సంక్షేమ పథకాలను రాష్ట్రంలోని ప్రతీ ఇంటా జగనన్న అందిస్తున్నారు అన్నారు. సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగింపునకు మరలా ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని పార్టీలో చేరిన వారిని మండలాధీశుడు పర్వత రాజబాబు కోరారు. ఈ కార్యక్రమంలో

వైసీపీ కార్యకర్తలు పర్వత మోహన్, పగడాల బాబ్జి, పర్వత వివేక్, ఆచంట వెంకటేశ్వరరావు, గుద్ధాటి నాగేశ్వరరావు, అడపా దొంగబాబు, పిల్లా గంగాధర్, పర్వత బాబ్జి, కుర్రె దొరబాబు, పడాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో ఉప్పు నీటిని తాగితే ఆరోగ్య ప్రయోజనాలెన్నో!

వేసవిలో విపరీతమైన ఎండల వల్ల చెమటలు పట్టడం డీహైడ్రేషన్‌కి గురవ్వడం జరుగుతుంటుంది. రోజుకి ఎన్ని నీటిని తాగినా సరే నోరు ఎండిపోతుంది. చల్లని నీరు లేదా, కొబ్బరి నీళ్లు ఇలా రకరకాలుగా పానీయాలు తీసుకున్నా సరే ఎన్నో అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. ఈ కాలంలో నీటిలో చిటికెడు ఉప్పు కలుపుకుని తాగితే ఆరోగ్యానికి మంచిదని, ముఖ్యంగా డీహైడ్రేషన్‌కి గురయ్యే ప్రమాదం తగ్గుతుందని వైద్యులు చెబుతున్నారు.

వేసవిలో విపరీతంగా చెమట పడుతుంది. దీంతో చెమట రూపంలో సోడియం మాత్రమే కాకుండా ముఖ్యమైన ఎలక్ట్రోలైట్లను కూడా కోల్పోతాము. అందుకే నీటిలో ఉప్పును కలిపి తాగితే తిరిగి శరీరానికి సోడియం అందుతుంది. తద్వారా డీహైడ్రేషన్ నుంచి కూడా తప్పించుకోవచ్చని వైద్యులు సూచిస్తున్నారు.

ఉప్పు నీటిని అందరూ తీసుకోకూడదు. రక్తపోటు అధికంగా ఉన్నవారు మాత్రం తప్పనిసరిగా ఉప్పునీటిని తీసుకోబోయే వైద్యుల్ని సంప్రదించడం మంచిది.

మూత్రపిండాల పనితీరు సాధారణంగా ఉన్న వ్యక్తులు కూడా ఉప్పునీటిని తీసుకోవాల్సిన అవసరం లేదని వైద్యులు చెబుతున్నారు.

మహిళలూ... ఈ విటమిన్లు అందేలా చూసుకోండి!

ఆరోగ్య పరిరక్షణలో సమతుల్య ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది. మహిళలు తమ డైట్‌లో కచ్చితంగా పోషకాలు ఉండే ఆహారాన్ని తీసుకోవాలి. మహిళలు వయస్సు పెరిగే కొద్దీ అనేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటారు. రుతుస్రావం నుంచి ప్రెగెన్సీ, డెలివరీ, మెనోపాజ్ వరకూ ఇలా శరీరంలో అనేక మార్పులు చోటుచేసుకుంటాయి. రక్తహీనత, నీరసం, అలసట, తలనొప్పి, రోగ నిరోధకశక్తి తగ్గటం, ప్రెగెన్సీ సంబంధిత రుగ్మతలు, రొమ్ము క్యాన్సర్, ఆర్థరైటిస్, ఓవేరియన్, పాలీసిస్టోసిస్ వంటి సమస్యలతో ఎక్కువగా ఇబ్బందులు పడుతుంటారు. వయస్సు రీత్యా మహిళలకు శరీరంలో వచ్చే మార్పుల కారణంగా వారికి పలు రకాల విటమిన్లు అవసరమవుతాయి. మగవారితో పోలిస్తే మహిళలకు ప్రత్యేకంగా కొన్ని విటమిన్లు అవసరమవుతాయి. వాటి గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

విటమిన్–ఎ : మహిళల ఆరోగ్యానికి విటమిన్ఎ కీలకమైంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఎముకలు, దంతాలు ఆరోగ్యంగా ఉండటానికి 'ఎ' విటమిన్ తీసుకోవటం అత్యంత అవసరం. దీనికోసం టమోటా, క్యారెట్, బప్పాయి, గుమ్మడికాయ, పాలకూర, చేపలు, పాలు, గుడ్లు, పుచ్చకాయ వంటివి ప్రతిరోజూ తీసుకుంటుండాలి.

విటమిన్–సి : రోగ నిరోధక శక్తికి పెంపొందించుకోవటానికి తప్పకుండా రోజువారీ డైట్‌లో తీసుకోవాలి. ఇది రొమ్ము క్యాన్సర్ వంటి వ్యాధులను నిరోధిస్తుంది. గర్భిణులు, పాలిచ్చే తల్లుల ఆరోగ్యానికి ఇది ఎంతో అవసరం. ఇది సిట్రస్ ఫ్రూట్స్, బంగాళా దుంపలు, స్ట్రాబెర్రీస్, టమాటో, జామ, ఉసిరి వంటి వాటిలో లభిస్తుంది.

విటమిన్–డి : శరీరంలో కాల్షియం పెరుగుదలకు అవసరమైన 'డి' విటమిన్ మహిళల ఆరోగ్యానికి అత్యంత అవసరం. వయస్సుపైబడే కొద్దీ కీళ్ల అరుగుదల, కీళ్ల నొప్పులు వంటివి రాకుండా ఉండేందుకు విటమిన్–డి తీసుకోవటం అవసరం. ఇంటిపట్టునే ఉండే గృహిణుల్లో ఈ విటమిన్ ఎక్కువగా లోపిస్తుంది. అలాంటివాళ్లు రోజుకు కాసేపు ఎండలో ఉండటం అవసరం.

విటమిన్–బి3 : కణాల పనితీరు, పోషకాలను గ్రహించటంలో, నాడీ వ్యవస్థ పనితీరులో 'బి3' విటమిన్ కీలకం. ఇది ట్యూనా చేపలు, వేరుశెనగలు, పుట్టగొడుగులు, గోధుమలు, పాలు, గుడ్లు, బీన్స్ వంటి వాటిలో ఉంటుంది. విటమిన్–బి6 : హార్మోన్ల ఉత్పత్తికి, మెదడు ఆరోగ్యానికి, రక్తహీనత వంటి సమస్యలను నివారించటానికి విటమిన్–బి6 అవసరం. దీనికోసం డ్రైఫ్రూట్స్, నట్స్, ఎగ్స్, ముడి ధాన్యాలు, బీన్స్, అరటిపండ్లు, మాంసం, ఓట్లు వంటివి తీసుకోవాలి. విటమిన్–బి9 : ముఖ్యమైన విటమిన్లలో 'బి9ః(ఫోలిక్ యాసిడ్) కూడా ఒకటి. ఇది గర్భిణుల ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఒత్తిడి, డిప్రెషన్ వంటి సమస్యలను తగ్గిస్తుంది. ఇది ఆకుకూరలు, బీన్స్, పప్పు ధాన్యాలు, అరటిపండ్లు, చేపల్లో ఎక్కువగా ఉంటుంది.

విటమిన్–బి12 : మహిళల్లో రక్తహీనత తగ్గటానికి విటమిన్–బి 12 తీసుకోవడం అవసరం. ఇది రక్త కణాలు ఏర్పడటానికి, మెటబాలిజం

చిన్నారులకు జలుబు దగ్గు తగ్గాలంటే

సీజన్ మారితే చాలు.. చిన్నారులకు జలుబు, దగ్గు సమస్యలు వెంటాడుతాయి. ఒక్కోసారి ఎన్ని మందులు వాడినా సరే వీటి నుంచి ఉపశమనం లభించదు. విపరీతమైన దగ్గుతో రాత్రిపూట నిద్రలేక సతమతమవుతారు. మరి చిన్నారులు ఈ వ్యాధుల నుంచి ఉపశమనం లభించాలంటే ఈ రెసిపీని ట్రై చేయండి అని ప్రముఖ బాలీవుడ్ నటి రవీనా టాండన్ సలహా ఇచ్చారు. మరి ఆ రెసిపీ ఏంటో తెలుసుకుందామా..?!

వాము కొద్దిగా, లవంగాలు %––% రెండు, మిరియాలు %––% నాలుగు, బెల్లం %––% టేబుల్ స్పూను, నెయ్యి %––% కొద్దిగా, అల్లం పేస్టు %––% అర టేబుల్ స్పూను, పసుపు– చిటికెడు. వీటన్నింటినీ ఒక గ్లాసు నీటిలో వేసుకుని కొద్దిసేపు మరిగించాలి. ఆ తర్వాత ఈ నీటిని వడకట్టి, తీసుకోబోయే ముందు నెయ్యి వేసుకోవాలి. ఈ నీటిని

చిన్నారులతోపాటు ఎవరైనా తీసుకోవచ్చు. ఈ నీటిని చిన్నారులు తాగితే జలుబు దగ్గు సమస్యల నుంచి త్వరగా ఉపశమనం పొందుతారని రవీనా టాండన్ తన ఇన్‌స్టాగ్రామ్ పోస్టులో రాసుకొచ్చారు. ఇందులో వాడిన పదార్థాలన్నీ కూడా ఆరోగ్యానికి మేలు చేసేవేనని న్యూట్రీషియన్లు చెబుతున్నారు.

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఏలూరు వెయిట్ లిఫ్టింగ్ కోచింగ్ సెంటర్‌కి అమలాపురం నుండి శశికల

అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఏలూరు వెయిట్ లిఫ్టింగ్ కోచింగ్ సెంటర్ కి అమలాపురం హెల్త్ అండ్ ఫిట్నెస్ జిమ్ వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారిని యు.శశికళ కు సెలక్షన్ వచ్చినట్లు స్పోర్ట్స్ అఫ్ ఇండియా ఏలూరు సెంటర్ నుండి ఉత్తోరులు అందినట్లు కోచ్ కంకిపాటి వెంకటేశ్వరరావు తెలిపారు . గత నెలలో జరిగిన వెయిట్ లిఫ్టింగ్ సాయి స్పోర్ట్స్ హాస్టల్ కోచింగ్ సెంటర్ కి సెలక్షన్ ట్రయిల్స్ లో పాల్గొని అత్యుత్తమ ప్రదర్శన కనబరిచినందుకు. స్పోర్ట్స్ అధారిటీ ఆఫ్ ఇండియా వెయిట్ లిఫ్టింగ్ కోచింగ్ సెంటర్ కి ఎంపికైన యు. శశికళను కోనసీమ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రతినిధులు ఎనుముల కృష్ణం పద్మరాజు, ఒంటెద్దు వెంకన్న నాయుడు, దొమ్మేటి వెంకటరమణ, నగబేరి కృష్ణమూర్తి, గారపాటి చంద్రశేఖర్, పి ఈ టి,వి.బుజ్జి మట్టపర్తి వెంకట సముద్రం మరియు వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారులందరూ శుభాకాంక్షలు తెలిపారని కోచ్ వెంకటేశ్వర రావు తెలిపారు.

సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో వైసీపీలోకి చేరికలు

విశ్వం వాయిస్ న్యూస్ రామచంద్రపురం నియోజకవర్గం కె గంగవరం మండలం లో టిడిపిని వీడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లోకి భారీ చేరికలు.బాలాంత్రం గ్రామానికి చెందిన తెలుగుదేశం,జనసేన పార్టీలకు చెందిన కార్యకర్తలు వైఎస్ఆర్సిపి లోకి చేరారు.పార్టీలోకి చేరిన వారికి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లి సూర్యప్రకాష్ పార్టీ కండువా కప్పి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో సీఎం జగనన్న పాలన ఒక సువర్ణ అధ్యయంగా నిలిచిపోతుంది ఆయన అన్నారు.ఈకార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.అలాగే అంభిక పల్లి అగ్రహారం, నరసరావుపేట,చోడవరం, జూపాడు గ్రామాలలో ఎస్ సి సెల్ నాయకులు సూర్యప్రకాష్ కి మద్దతు ఇవ్వాలని గ్రామాలలో పెద్దలను కలిసి గెలుపుకి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

పీఏసీఎస్ సీఈఓ సొమ్ము అందజేత

కరప, విశ్వంవాయిస్ న్యూస్: మండల కేంద్రం కరప ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం (పీఏసీఎస్) సీఈఓగా పనిచేసిన చోడవునీడి మంగతాయారు గతయేడాది తన ఇంటివద్ద గ్యాస్ సిలిండర్ పేలి మృతిచెందారు. సదరు సీఈఓ మంగతాయారుకు రావాల్సిన గ్రాడ్యుటీ సొమ్ము రూ 1.03 లక్షలు, ఎరియర్స్ సొమ్ము రూ 1.09లక్షలు వెరశి రూ 2.12 లక్షలు సొమ్మును సొసైటీ తరపున శుక్రవారం ఆమె భర్త గౌతు వీరవెంకట దుర్గారావుకు పీఏసీఎస్ చైర్మన్ నక్కా వీరభద్రరావు అందజేశారు. పీఏసీఎస్ సీఈఓ పంపన వెంకటరమణ, మాజీ సీఈఓ చోడపునీడి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధులు బాబూ జగ్జీవన్ రామ్ జయంతి బాబూ జగ్జీవన్ రామ్ కు నివాళులు అర్పించిన సత్యానందరావు

కొత్తపేట ఏప్రియల్ 5. విశ్వం వాయిస్ న్యూస్.

స్వాతంత్ర్య సమరయోధులు బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని పురష్కరించుకుని కొత్తపేటలోని బండారు బులిసత్యం,చంద్రవతి కాపు కల్యాణ మండపంలో మాదిగ సోదరులతో కలిసి జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశం,జనసేన,భాజపా పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యానందరావు

సినీ వాయిస్ CINEMA

విజయంతో అందాల చిరు మందహాసం

ప్రేమమ్ సినిమాతో సౌత్ ఇండియన్ సినీ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించిన ముద్దుగుమ్మ అనుపమ పరమేశ్వరన్. ఈ అమ్మడు టాలీవుడ్, కోలీవుడ్ తో పాటు సొంత భాష అయిన మలయాళంలో కూడా రెగ్యులర్ గా సినిమాలు చేస్తూ బిజీ బిజీగా గడుపుతోంది. తాజాగా ఈ అమ్మడు టిల్లు స్క్వేర్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది.హీరోయిన్ గా కార్తికేయ 2 సినిమా తర్వాత అనుపమ పరమేశ్వరన్ కి ఓ భారీ కమర్షియల్ హిట్ కావాలి అనుకుంటున్న సమయంలో టిల్లు తో కలిసి వచ్చి టిల్లు స్క్వేర్ తో భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఈ అమ్మడిని మొదటి సారి డిఫరెంట్ రోల్ లో చూశామంటూ ప్రేక్షకులు కామెంట్స్ చేస్తున్నారు.ఇకపై అనుపమ ను మరింత కొత్తగా అందంగా చూస్తారు అంటూ ఆమె సన్నిహితులు మరియు ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో తాజాగా అనుపమ షేర్ చేసిన ఫోటోలు ఆమె విజయం తాలూకు ఆనందం ను చూపించకనే చూపిస్తున్నాయి. అనుపమ పరమేశ్వరన్ అందాల ఆరబోత ఫోటోలను ఇకపై రెగ్యులర్ గా షేర్ చేయడం ఖాయం. ఇదే జోష్ తో బాలీవుడ్ లో కూడా ఈ అమ్మడు ఎంట్రీ ఇస్తుందనే నమ్మకంను ఇండస్ట్రీ వర్గాల వారు వ్యక్తం చేస్తున్నారు. అందంతో పాటు అభినయంతో మెప్పించడంలో కొద్ది మంది హీరోయిన్స్ టాప్. వారిలో అనుపమ పరమేశ్వరన్ ఒకరు అనడంలో సందేహం లేదు.

ఎగిరెగిరి పడుతోంది యవ్వనశిరి

శాండల్వుడ్ లో గ్లామరస్ కథానాయికగా రాగిణి ద్వివేదికి చక్కని ఫాలోయింగ్ ఉంది. పరిశ్రమ అగ్ర హీరోల సరసన నటించిన ఈ బ్యూటీ కెరీర్ రెండేళ్ల క్రితం వరకూ ఒక రేంజులో సాగింది. కానీ అనూహ్యంగా డ్రగ్స్ స్కాండల్‌లో తన పేరు వినిపించడం జైలుకు వెళ్లడం వగైరా అంశాలతో రాగిణి ఖ్యాతి మసకబారింది. అదంతా అటుంచితే రాగిణి ప్రస్తుతం బెయిల్ పై జైలు బయటే ఉంది. తదుపరి సినీ నటిగా తన కెరీర్ ని దారిలో పెట్టాలని ప్రయత్నిస్తోంది. ముఖ్యంగా సోషల్ మీడియాల్లో రాగిణి నిరంతరం ఫోటోషఉట్లు వీడియో షఉట్లను షేర్ చేస్తూ అగ్గి రాజేస్తోంది. అయినా మునుపటిలా తన నిర్మాతలు దర్శకుల నుంచి ఆఫర్లు అయితే రాలేదు. తాజాగా రాగిణి ఫోటోషఉట్ ఒకటి అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. ఈ ఫోటోషఉట్ బెంగళూరు మారియట్ హొటల్ లో తీసినది. వశీంఖాన్ అనే ఫ్యాషన్ బ్లాగర్ దీనిని ఇన్ స్టాలో షేర్ చేయగా వైరల్ గా మారింది. బ్లాక్ డిజైనర్ టాప్.. కాంబినేషన్ బ్లాక్ పరికిణీలో రాగిణి అందంగా కనిపిస్తోంది. అయితే డ్యాన్స్ ఫ్లోర్ పై తన పరికిణీ గాల్లోకి లేచి ఎగురుతుండడంతో ఆ దృశ్యం చూపరులను ఆకర్షించింది. రాగిణి యవ్వనశిరి ఎగిరెగిరి పడుతోంది... అందాలను బోల్డ్ గా ప్రదర్శించడానికి ఇప్పటికీ వెనకాడడం లేదు! అంటూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది.

క్రీడా వాయిస్

మిల్లర్‌కు గాయం.. రెండు వారాలపాటు జట్టుకు దూరం

అహ్మదాబాద్: గుజరాత్ టైటాన్స్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ జట్టు హిట్టర్ డేవిడ్ మిల్లర్ గాయం కారణంగా మరికొన్ని మ్యాచ్‌లకు దూరం కానున్నాడు. అతడు కోలుకునేందుకు మరో రెండు వారాలు పట్టనుందని సమాచారం. దీంతో ప్రత్యర్థులన వణికించే మిల్లర్ గాయపడడం, టోర్నీకి దూరమవ్వడం గురించి శుక్రవారం కేన్ విలియమ్సన్ వెల్లడించాడు. 'జట్టు సభ్యులతో మైదానంలోకి దిగడం సంతోషంగా ఉంది. వారానికి పైగా మిల్లర్ సేవల్ని కోల్పోవడం బాధాకరం' అని తెలిపాడు. మిల్లర్ వచ్చేంతవరకూ విలియమ్సన్ ఆడుతాడని గుజరాత్ యాజమాన్యం తెలిపింది. మిడిలార్డర్‌లో సిక్సర్లతో విరుచుకుపడే కిల్లర్ మిల్లర్ లేకపోవడం గుజరాత్‌కు పెద్ద లోటే. ఈ చిచ్చరపిడుగు జట్టులో లేకపోవడంతో పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ ఓటమిపాలైంది. పదిహేడో సీజన్‌లో సొంత గడ్డపై రెండు మ్యాచుల్లో గెలిచిన గుజరాత్ పంజాబ్, చెన్నై చేతుల్లో ఓడింది.

అంధకారంలో ఉప్పల్ స్టేడియం



ఉప్పల్ : భారీగా పేరుకుపోయిన బకాయిలు చెల్లించని కారణంగా%ా% ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో చెన్నై, హైదరాబాద్ జట్లు ఉండగానే విద్యుత్తు సరఫరాను నిలిపేశారు. విద్యుత్తు బకాయి రూ.1.63 కోట్లు చెల్లించకుండానే ఐపిఎల్ మ్యాచ్‌లకు విద్యుత్తు వాడకంతో ఆ శాఖ అధికారులు కరెంటు సరఫరాను ఆపేశారు. నోటీసులిచ్చినా హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) స్పందించలేదు. కొద్దిసేపటికి మళ్లీ కరెంటును పునరుద్ధరించారు. హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్ మోహన్ రావు మాట్లాడుతూ %ా% ఉప్పల్ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్, చెన్నై సూపర్ కింగ్స్ మ్యాచ్ యథావిధిగా సాగుతుందని తెలిపారు. స్టేడియానికి కరెంట్ తిప్పలు తాత్కాలికంగా తప్పాయని అన్నారు. క్రికెట్ అభిమానులు నిరుత్సాహం చెందవద్దన్న కారణంతో.. బకాయిల చెల్లింపులకు ఒక రోజు అదనపు సమయం ఇచ్చినట్లు విద్యుత్‌శాఖ పేర్కొంది. దాంతో నేటి రాత్రి 7.30 గంటలకు మ్యాచ్ ఎలాంటి అంతరాయాలు లేకుండా జరగనుంది. ఉప్పల్ స్డేడియంలో శుక్రవారం జరుగనున్న ఐపిఎల్ మ్యాచ్‌కు టీఎస్‌ఆర్టీసీ 24 డిపోల నుంచి 60 బస్సులు నడపనున్నట్లు ప్రకటించింది. సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 11.30 గంటల వరకూ ఉంటాయి.

చెన్నైను చిత్తు చేసిన సన్‌రైజర్

హెూం గ్రౌండ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ మరోసారి సత్తా చాటింది. చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో.. తొలుత ప్రత్యర్థిని ఓ మాదిరి స్కోరుకే పరిమితం చేసిన సన్‌రైజర్స్.. ఆ తర్వాత బ్యాటింగ్‌లో అదరగొట్టింది. 166 రన్స్ లక్ష్యంతో ఇన్నింగ్స్ ప్రారంభించిన సన్‌రైజర్స్‌కు యువ ఓపెనర్ అభిషేక్ శర్మ అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చాడు. 4 సిక్సులు, 3 ఫోర్లు బాదిన అభిషేక్ 12 బంతుల్లోనే 37 పరుగులు చేశాడు. దీంతో 3 ఓవర్లలోనే సన్‌రైజర్స్ 46 పరుగులు చేసింది. 2.4వ ఓవర్లో అభిషేక్ శర్మను చాహర్ పెవిలియన్ చేర్చడంతో చెన్నై ఊపిరి పీల్చుకుంది.

అయితే అభిషేక్ ఔటైన తర్వాత ట్రావిస్ హెడ్, అయిడెన్ మర్‌క్రమ్ దూకుడును కొనసాగించారు. 24 బంతుల్లో 31 పరుగులు చేసిన హెడ్‌ను థీక్షణ ఔట్ చేయగా.. 35 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న మర్‌క్రమ్.. మొయిన్ అలీ బౌలింగ్‌లో రివర్స్ స్వీప్ షాట్‌కు యత్నించి ఎల్బీగా వెనుదిరిగాడు. అప్పటికే సన్‌రైజర్స్ 14 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 132 పరుగులు చేసింది. నితీశ్ రెడ్డి (8 బంతుల్లో 14 నాటౌట్), హెన్రిచ్ క్లాసెన్ (11 బంతుల్లో 10 నాటౌట్) 18.1 ఓవర్లలో లాంఛనాన్ని ముగించారు. సన్‌రైజర్స్ 6 వికెట్ల తేడాతో విజయాన్ని ఖాతాలో వేసుకుంది.

అంతకు ముందు టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన చెన్నై సూపర్ కింగ్స్‌కు ఆశించిన ఆరంభం లభించలేదు. ఓపెనర్ రచిన్ రవీంద్ర (9 బంతుల్లో 12) భువీ బౌలింగ్‌లో వెనుదిరిగాడు. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ (21 బంతుల్లో 26)ను షహబాజ్ అహ్మద్ ఔట్ చేశాడు. 54 పరుగులకే 2 వికెట్లు కోల్పోయిన చెన్నైను అజింక్య రహానే (30 బంతుల్లో 35), శివమ్ దూబే (24 బంతుల్లో 45) ఆదుకున్నారు. వీరిద్దరూ మూడో వికెట్‌కు 65 పరుగులు జోడించారు. అయితే దూబే ఔటయ్యాక చెన్నై జోరు తగ్గింది.

ఆఖరి ఐదు ఓవర్లో సన్‌రైజర్స్ బౌలర్లు పుంజుకున్నారు. స్లో బంతులతో పరుగులు ఇవ్వకుండా చెన్నైను కట్టడి చేశారు. జడేజా (23 బంతుల్లో 31 నాటౌట్) ఫర్వాలేదనిపించగా.. ఆఖరి ఓవర్లో క్రీజ్‌లోకి వచ్చిన ధోనీ 2 బంతుల్లో 1 పరుగు చేశాడు. ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ ఏకంగా ఏడుగురు బౌలర్లతో బౌలింగ్ చేయించడం గమనార్హం.

ఈ మ్యాచ్‌లో దుబే మినహా మిగతా చెన్నై బ్యాటర్లెవరూ దూకుడుగా ఆడలేకపోవడం సూపర్ కింగ్స్‌ను దెబ్బతీసింది. చెన్నై బ్యాటర్లు తడబడిన పిచ్ మీదే అభిషేక్ శర్మ సుడిగాలి ఇన్నింగ్స్ ఆడాడు.

ప్రణయ్, అన్మోల్‌కు పగ్గాలు

థామస్, ఉబెర్ కప్‌లకు జట్ల ప్రకటన

న్యూఢిల్లీ: థామస్, ఉబెర్ కప్‌లకు జట్లను భారత బ్యాడ్మింటన్ ఫెడరేషన్(బాయ్) శుక్రవారం ప్రకటించింది. పురుషుల జట్టుకు హెచ్‌ఎస్ ప్రణయ్, మహిళల జట్టుకు జాతీయ ఛాంపియన్ అన్మోల్ కర్బ్ సారథ్యం వహించనున్నారు. పివి సింధు పారిస్ ఒలింపిక్స్ సన్నాహాల్లో భాగంగా ఈ టోర్నమెంట్‌కు దూరంగా ఉండాలని నిర్ణయించుకుంది. గాయం కారణంగా ఆటకు దూరమై ఫిబ్రవరిలో ఆసియా టీమ్ ఛాంపియన్‌షిప్ ద్వారా పునరాగమనం చేసిన సింధు అప్పట్నుంచి ఆరు టోర్నీల్లో ఆడింది. ఒలింపిక్స్‌కు మరింత ఫిట్‌గా ఉండేందుకు సింధు ఉబెర్ కప్‌కు దూరమైందని బారు కార్యదర్శి సంజరు మిశ్రా తెలిపాడు. సింధు తప్పుకోవడంతో డబుల్స్ జోడీలు గాయత్రి గోపీచంద్-ట్రీసా జాలీ, అశ్విని పొన్నప్ప- తనీషా క్రాస్టో కూడా టోర్నీ నుంచి వైదొలిగారు. సింధు గైర్హాజరీలో భారత్ పూర్తిస్థాయి జట్టు కాదని భావించిన ఈ రెండు జోడీలు టోర్నీకి దూరమయ్యాయి. థామస్ కప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ భారత పురుషుల బృందం పటిష్టమైన జట్టుతో బరిలో దిగుతోంది. ఈనెల 27న చెంగ్‌డులో థామస్ అండ్ ఉబెర్ కప్ ప్రారంభం కానుంది.

థామస్ కప్%ా

%సింగిల్స్: హెచ్.ఎస్.ప్రణరు, లక్ష్యసేన్, కిదాంబి శ్రీకాంత్, కిరణ్ జార్జ్, ప్రియాన్షు రజావత్..
డబుల్స్: సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి, అర్జున్-ధ్రువ్ కపిల

ఉబెర్ కప్..

సింగిల్స్: అన్మోల్ ఖర్బ్, తన్వీ శర్మ, అస్మిత చాలిహా, ఇషారాణి
డబుల్స్: శృతి మిశ్రా-ప్రియా కొంజేగ్వమ్, సిమ్రన్ సింఘీ-రితికా ఠాకూర్
థామస్‌కప్-2024 జట్లు: చైనా, డెన్మార్క్, ఇండోనేషియా, జపాన్, మలేషియా, ఇండియా, చైనీస్ తైపీ, కొరియా, థారులాండ్, కెనడా, హాంకాంగ్, జర్మనీ, ఇంగ్లండ్, చెక్‌రిపబ్లిక్, అల్జీరియా, ఆస్ట్రేలియా.
ఉబెర్‌కప్-2024 జట్లు: చైనా, కొరియా, జపాన్, థారులాండ్, ఇండోనేషియా, చైనీస్ తైపీ, ఇండియా, డెన్మార్క్, అమెరికా, మలేషియా, హాంకాంగ్, కెనడా, సింగపూర్, ఆస్ట్రేలియా, మెక్సికో, ఉగాండా.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్ CINEMA
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్యా వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com